

ముఖ్యమంత్రి సభా స్థలిని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చిత్రంలో వైరా ఎంఎల్ఏ రాందాస్ నాయక్, కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్




# మనం
## ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com మంగళవారం | 23 | జూన్ | 2026 | పేజీలు : 16


# ముఖ్యమంతి సభను విజయవంతం చేయాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- చింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం



**చింతకాని, జూన్ 22(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను 15లో..

## వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి
### వైద్యాధికారుల హాజరుపై కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 22 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది విధి నిర్వహణ, ప్రధాన కార్యాలయ హాజరు మరియు సేవల అందజేతపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని వైద్యాధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది విధిగా ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉండాలని, విధి సమయాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన మాతృ మరణ ఘటనల నేపథ్యంలో ప్రతి వైద్యాధికారి మరింత బాధ్యతతో పనిచేయాలని, గర్భిణీల పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవలు, రెఫరల్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించారు , సమయపాలన పాటించని వైద్యాధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అందరు కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, జిల్లాలో అన్ని ఆరోగ్య సంస్థల్లో హాజరు, సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ తుకారాం రాథోడ్ హ, జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల గుండాల మండలంలో ఓ బాలింత మృతి చెందిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయిన నేపథ్యంలో, రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్ బి రవీందర్ నాయక్ జిల్లాకు వచ్చి బాలింత కేసు విషయమై ఆరా తీసారు. ఈ నేపథ్యంలో, రాబోయే వానాకాలం దృష్ట్యా, పూర్తిగా ఏజెన్సీ జిల్లా అయిన జిల్లాలో, వైద్య సదుపాయాలు పెద ప్రజలకు సంపూర్ణంగా ఆరోగ్య సేవలు అందించాలనే తలంపుతో, వైద్యశాఖను అప్రమత్తం చేశారు.

# ఇంటింటికీ సంక్షేమం

- పదేళ్ల గత పాలకుల నిర్లక్ష్యానికి చెక్..
- ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు అండ
- మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట..
- 30 నెలల్లో రూ. 67 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, జూన్ 22 (మనం.బ్యూరో):** రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి ఇంటికీ చేరుతోందని, ఈ అద్భుత ప్రగతిని మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా లోకానికి సమాన అవకాశాలు కల్పించడంతో పాటు, వారిని ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గత పాలకుల పదేళ్ల నిరంకుశ పాలనలో పేద ప్రజలు ఇళ్ల కోసం ఎదురుచూసి అలసిపోయారని భట్టి విక్రమార్క విమర్శించారు. కాంగ్రెస్ 6లో..



మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

## ఐదు లక్షల ఇందిరమ్మ పథకం వెంటనే వెంటనే అమలు చేయాలి

### కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా



**ఖమ్మం, జూన్ 22(మనం న్యూస్):** ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని సిపిఎంఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ విమర్శించారు. ఖమ్మం నగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద 27వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో వై విక్రమ్ మాట్లాడుతూ 27వ పరిధిలోని శ్రీనువాస నగర్ ప్రాంతంలో అనేక మందికి ఐదు లక్షల ఇందిరమ్మ పథకం కింద అర్హత వున్నప్పటికీ వారికి ఆ పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేయలేదు అని ఆరోపించారు. ఈ ప్రాంతంలో రోడ్ వెడల్పు కోసం పేద ఇళ్లు కూల్చాలని ప్రయత్నం జరిగింది అని పేదల ఇళ్లు కూల్చడం పని ఆపాలని డిమాండ్ చేశారు. రెండు విడత ఐదు లక్షల ఇందిరమ్మ పథకం ప్రారంభం చేస్తామని మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. పెన్షన్ 2000 రూపాయలు నుంచి 4000 వేలు పెంచుతాం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వ హామీ అమలు కావడం లేదు అని విమర్శించారు. కొత్త పెన్షన్ లు ఇస్తామని ఈమధ్య ప్రభుత్వం హడావుడి చేసి తిరిగి మళ్లీ అధికారులు మౌనం వహిస్తున్నారు అని విమర్శించారు. మహిళా పథకం కింద వైట్ రేషన్ కార్డు వున్నవారికి నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయి అని, కమిషనర్, జిల్లా మంత్రి దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో వేలాది మంది అర్హత వున్న వారు అద్దె ఇళ్లలో వుంటున్నారు అని వారికి వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భుక్యా శ్రీనువాసురావు, మీరా సాహెబ్, సైదులు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

## యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలిః ఖమ్మం ఏసిపి

**ఖమ్మం, జూన్ 22(మనం న్యూస్):**
యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపి రమణమూర్తి అన్నారు. మత్తు పదార్ధాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నగరంలోని స్టెమ్ పార్క్ జూనియర్ కళాశాల జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు. చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు.



## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి.. హెల్త్ కార్డులు సత్వరమే ఇవ్వాలి

### ఐదు విడతల డిఏ మంజూరు చేయాలి – పిఆర్సి సత్వరం ప్రకటించాలి

### ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలని వినతి




**ఖమ్మం, జూన్ 22(మనం న్యూస్):** సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరుతున్నామని ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో హాజరైన పెన్షనర్ల సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి పేరున చేసిన మెమొరాండం ప్రతిని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కారుమంచి శ్రీనివాసరావు కు అందజేశారు. పెన్షనర్లకు తక్షణమే నగదురహిత వైద్యం అమలయ్యేలా హెల్త్ కార్డులు అందించాలని, పెండింగ్ లో వున్న ఐదువిడతల డిఏమంజూరు చేయాలని, పిఆర్సిని సత్వరం ప్రకటించి అమలు చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని తమ సంఘం కోరుతున్నదని, ఆమేరకు రాష్ట్ర వ్యాపితంగా నేడు ఆయా జిల్లా కేంద్రాలలో జిల్లాకలెక్టర్ లకు మెమొరాండం అందజేసినట్లు ఎస్జిపిఏటి నాయకులు విమేరిఏసుపాదం, పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండశరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లావెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి తాడిఅంజలి, టిపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మనోహరరాజు, విశ్రాంత మండల విద్యాధికారి పాకనాటి నాగిరెడ్డి, జిల్లా నాయకులు బెల్లం రాధాకృష్ణ మూర్తి, జి మధుకరరెడ్డి, ఊడుగు సుధాకర్, చాపల మడుగు సుధాకర్, యండిహుస్సేన్, గండ్లూరి కృష్ణారావు, ప్రసాదరావు, ఖమ్మం నగర శాఖ ముఖ్యకార్యకర్తలు యంరామారావు, చీదిరాల వెంకటేశ్వరరావు, ఏసాగర్, వెచ్చా రామకృష్ణ, పి.వీరభద్రరావు, మధుసూధనరెడ్డి, పి.నాగేశ్వరరావు, ఆదినారాయణ, వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాలు, యూనిఫామ్‌లను అందించాలి

### ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అల్పాహార పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్




**ఖమ్మం, జూన్ 22(మనం న్యూస్):** విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాలు, యూనిఫామ్‌లను అందించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసి కలెక్టరేట్ ఏవో కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, నోట్ బుక్స్ అందించలేదు అన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా పలు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దానితోపాటు మండలాలలో పర్యవేక్షణ చేయాల్సినటువంటి మండల విద్యాశాఖ అధికారి పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని తక్షణమే వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా అమలు చేసేటువంటి పరిస్థితి లేదని తక్షణమే దానిని కూడా అమలు చేయాలని తెలిపారు. దానితోపాటు ప్రభుత్వ హాస్టళ్లకు కళాశాలలకు మౌలిక వసతులు కోసం నిధులను కేటాయించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా లక్షల రూపాయల్లో తల్లిదండ్రుల నుండి ఫీజులను వసూలు చేస్తున్నారని అయినా కానీ విద్యాశాఖకు సంబంధించినటువంటి అధికారులు చోద్యం చూస్తా ఉన్నారు. జిల్లావ్యాప్తంగా అనేక రకాల కోచింగ్ సెంటర్ల పేరుతో ఇంటర్మీడియట్ కళాశాలలు పుట్టుకొస్తున్న ఇంటర్మీడియట్ అధికారి నిమ్మకు నీరెత్తినట్టుగా ఆ విద్యాసంస్థలకే వత్తాసు పలుకుతూ ఉన్నారని తక్షణమే పర్మిషన్ లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా విద్యా రంగాన్ని బలోపేతం చేసే విధంగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ బెజవాడ సాయి శేషు జిల్లా కమిటీ సభ్యులు త్రినాథ్, భాను శ్రీకర్,సుశాంత్, బాలాజీ నాయకులు శ్యామ్, లోహిత్ కుమార్, శ్రీకాంత్, కృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ



**ఖమ్మం, జూన్ 22(మనం న్యూస్):** ఇంజనీరింగ్ కళాశాలల ప్రవేశాలకు సంబంధించిన ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ మొదటి రోజైన సోమవారం నాడు ఎస్ ఆర్ బి జీఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభమైనది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తొలుత విద్యార్థికి సర్టిఫికెట్ల పరిశీలనా ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.వివిధ స్లాట్లలో నమోదు చేసుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు 650 మంది నమోదు చేసుకోగా,620 మంది హాజరయ్యారని కౌన్సిలింగ్ టెక్నికల్ పర్యవేక్షకులు డా.చందాసుధాకర్ తెలిపారు.భద్రాద్రి కొత్త గూడెం, సూర్యాపేట,మహబూబాబాద్, నల్లగొండ జిల్లాల విద్యార్థులు కౌన్సిలింగ్ కు హాజరయ్యారని వెల్లడించారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్ర కీలకం

## ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి



**నేలకొండపల్లి, జూన్ 22 (మనం న్యూస్) :** మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం స్థానిక నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి. సమీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక మరియు ఆర్థిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం అందుబాటులో ఉన్న చైల్డ్ హెల్ప్‌లైన్--1098, మహిళా హెల్ప్‌లైన్--181, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్--112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్--1930, దివ్యాంగుల హెల్ప్‌లైన్--14567 మరియు నషా ముక్త్ భారత్ అభియాన్ హెల్ప్‌లైన్--14446 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై చైతన్యం పెంపొందించేందుకు "నషా ముక్త్ భారత్ అభియాన్" అంశంపై వ్యాసరచన మరియు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం మరియు మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణం వంటి అంశాలపై తమ ఆలోచనలను వ్యక్తపరిచారు. జెండర్ స్పెషలిస్ట్ పి.ప్రమీల మాట్లాడుతూ... నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలు, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం, బాలికల రక్షణ, విద్య మరియు సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అవగాహనా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మనం



పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

# వర్గీకరణ రోస్టర్ పాయింట్లు సవరణపై డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన మాల మహానాడు నేతలు



**ఖమ్మం జూన్ 22 (మనం న్యూస్)** ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లపై మాలలకు జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మాల మహానాడు నేతలు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు గ్రూప్ త్రీ లో ఉన్న మాల వర్గానికి కేటాయించిన ప్రస్తుత రోస్టర్ పాయింట్లను సవరించాలని గ్రూప్ 3 ప్రారంభ పోస్టర్ పాయింట్లు లోనే మాలలకు సముచిత ప్రాధాన్యం కల్పించే విధంగా రోస్టర్ లో సవరణ చేయాలని గ్రూప్ త్రీ వర్గానికి 16వ రోస్టర్ పాయింట్ లోపల అవకాశం కల్పించాలని వారు కోరారు ప్రస్తుతం ఉన్న విధానం వల్ల మాలలు విద్యా ఉద్యోగ అవకాశాలు పూర్తిగా కోల్పోతున్నారని బట్టికి నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాలమహానాడు నేతలు గుంతేటి వీరభద్రం లింగాల రవికుమార్ దాసరి దానియేలు దామల సత్యం దాసరి శ్రీనివాస్ కొరివి భాస్కర్ కరాటే వేణు జమ్మి వీరబాబు కొట్టే నాగేంద్ర కుమార్ చింతమల్ల గురుమూర్తి కొప్పుల రామారావు నూకమల్ల రాజు మెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# నూతన తహశీల్దార్ కార్యాలయం భవనాన్ని వెంటనే నిర్మించాలి

## వినతి పత్రం అందించిన సిపిఎం బృందం



**తిరుమలాయపాలెం జూన్ 22 (మనం న్యూస్)** నూతన తహసిల్దార్ కార్యాలయం భవనాన్ని వెంటనే నిర్మించాల ని ప్రజల అవస్థలను సమస్యలపై భూభారతి సాదా బైనమా భూముల పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు వెంటనే ఇవ్వాలని కోరుతూ సోమవారం మండల సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు సిపిఎం బృందం వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ నూతన తహసిల్దార్ కార్యాలయం లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడున్న అద్దె భవనం ఇరుకుగా ఉండటం వల్ల వర్షానికి ఎండకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఇంతకు ముందు ఉన్న పాత తహసిల్దార్ భవనం ఇక్కడే ఉంది అనుకొని ప్రజలు అక్కడ కొచ్చి తిరిగి తాసిల్దార్ కార్యాలయం ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి వీలైనంత తొందరగా నూతన తహసిల్దార్ భవన కార్యాలయానికి నిధులు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే మండలం లో సాదా బైనామా పేరు మీద పట్టా పుస్తకాలు తక్షణమే రైతుల పేరు మీద పాస్ పుస్తకాలు ఇవ్వాలని రేషన్ కార్డు విద్యార్థిని విద్యార్థులకు కులం ఆదాయం సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వాలని విద్యార్థులకు పై చదువుల నిమిత్తం విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు వెంటనే జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు తుళ్లూరి నాగేశ్వరరావు కొమ్ము నాగేశ్వరరావు జోగుపర్తి ప్రసాద్ హరీష్ మట్టి గురవయ్య కోడి లింగయ్య, పోలే బోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# గాలివాన బీభత్సం: ఎర్రగడ్డలో లేచిపోయిన గుండమల్ల నరేష్ ఇంటిపైకప్పు



**తిరుమలాయపాలెం, జూన్ 22 (మనం న్యూస్)** మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో సోమవారం అకస్మాత్తుగా కురిసిన భారీ గాలివాన తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈ ఈదురు గాలుల ధాటికి గ్రామానికి చెందిన గుండమ్మల నరేష్ అనే నిరుపేద ఇల్లు పూర్తిగా దెబ్బతింది. గాలి తీవ్రతకు ఇంటిపై ఉన్న కప్పు ఒక్కసారిగా లేచిపోయి దూరంగా పడిపోయింది. కన్నీరుమున్నీరవుతున్న బాధితుడి కుటుంబం బాధితుడు గుండమ్మల నరేష్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవించే ఈ కుటుంబానికి ఉన్న ఒక్కగానొక్క ఆసరా ఈ ఇల్లే. ఇంటిపైకప్పు లేచిపోవడంతో ఇంట్లోని సామాగ్రి, నిత్యావసర వస్తువులు, పిల్లల పుస్తకాలు, బట్టలు అన్నీ వర్షానికి తడిసి ముద్దయ్యాయి. సర్వస్వం కోల్పోయి వీధిన పడిన తమను ప్రభుత్వ పెద్దలు, మండల అధికారులు తక్షణమే స్పందించి ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు. నరేష్ కుటుంబానికి అత్యవసర సహాయం అందించి, నివాస యోగ్యంగా ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## యాంటీ డ్రగ్స్ సదస్సులో పాల్గొన్న ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి





**తిరుమలాయపాలెం జూన్ 22 (మనం న్యూస్)** యువతను పట్టిపీడిస్తున్న వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు విద్యార్థి దశ నుంచే అవగాహన అవసరమని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్స్' (మత్తు పదార్థాల వ్యతిరేక) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో మత్తు పదార్థాల వాడకం యువత భవిష్యత్తును చీకట్లోకి నెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, కేవలం చదువుపైనే శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల నిర్మూలన కేవలం పోలీసుల వల్లే సాధ్యం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూసుమంచి సీఐ సంజీవ్, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక పోలీస్ సిబ్బంది వివిధ రాజకీయ నాయకులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా బీరోలు యువత



**తిరుమలాయపాలెం జూన్ 22 (మనం న్యూస్)** నేటి సమాజంలో ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటున్న తరుణంలో తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామ యువత మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం పొందలేక అవస్థలు పడుతున్న మధ్యతరగతి, పేద కుటుంబాల పరిస్థితిని చూసి చలించిన యువకులు వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆపదలో ఉన్నవారికి ఆసరా నేస్తాలు పేరుతో వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి, ప్రతి నెల గ్రామంలో అత్యవసర సహాయం అవసరమైన ఒక రోగిని గుర్తించి సభ్యుల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. సుమారు రూ 7 వేల నుంచి రూ.10 వేల వరకులి సమీకరించి నేరుగా బాధిత కుటుంబాలకు అందజేస్తూ వారి కష్టాల్లో కొంతైనా ఊరటనిస్తున్నారు. గ్రామ యువత చేపట్టిన ఈ సేవా కార్యక్రమం బీరోలుకే పరిమితం కాకుండా చుట్టుపక్కల గ్రామాల యువతకు స్ఫూర్తిగా నిలవాలని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న ఈ యువకుల సేవాభావాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

# వైరా గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం :తాతా

## రైతుకు యూరియా ఇవ్వలేని ప్రజా పాలన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**వైరా, జూన్ 22 (మనం న్యూస్) :** వైరా గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు అన్నారు. సోమవారం స్థానిక కమ్మవారి కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు.ఎస్ ఆర్ పై నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ జె సి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుకు యూరియా ఇవ్వాలేని స్థితిలో ప్రజా పాలన జరుగుతుందని రాష్ట్రంలో ఎక్కడైనా రైతు అరిగోస పడకుండా ఉన్నాడా ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు.అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని రైతు భరోసా, రైతు బీమా ఇంతవరకు సక్రమంగా ఇచ్చిన పాపాన పోలేదని రైతుకు యూరియా కూడా ఇవ్వలేని ఈ ప్రభుత్వాన్ని ప్రజాపాలన అంటారని నిలదీశారు. అంతేకాకుండా వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ భర్త నోరు దగ్గర పెట్టుకొని ఉండాలని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తక్కలపల్లి రవీందర్ మాట్లాడుతూ సర్ పేరుతో కాంగ్రెస్ పెద్ద కుట్ర పన్నిందని. దానని తిప్పి కొట్టేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు ఇంటింటికి తిరిగి ఓటరుకు ఏస్ ఐ ఆర్ యొక్క ఆవశ్యకతను వివరించాలని కోరారు.సమన్వయ కమిటీలు పార్టీకి ఆయువుపట్టని అన్నారు. గ్రామాల్లో మళ్ళీ కెసిఆర్ రావాలని 100% ప్రజలు కోరుకుంటున్నారని ఆ దిశగా ప్రతి కార్యకర్త పార్టీకి సేవ చేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు ఉంటాయని అన్నారు. రాజకీయ నాయకుడే సమాజానికి వైద్యం చేసే వైద్యులని చెడిపోతున్న సమాజానికి రాజకీయ నాయకులు వైద్యం చేయాలని అన్నారు. అనంతరం తాత మధుసూదన్ రావు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో 2029 లో టిఆర్ఎస్ జండా ఎగరటం ఖాయమని ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన బిఆర్ఎస్ గెలుపును ఆపలేరని అన్నారు. వైరా ఎమ్మెల్యే కూడా గాలివాటంకు వచ్చినవాడేనని బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని కొనిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఒప్పుకోమని అన్నారు. సిరిపురం లో వైరా ఎమ్మెల్యే బెదిరించిన తలవంచకుండా పోరాడి సర్పంచ్ సాధించుకున్నామని గుర్తు చేశారు. వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రీజియన్ ద్వారా తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తుందని. సర్ వల్ల పశ్చిమ బెంగాల్ లో 95 లక్షల ఓట్లు గల్లంతు అయ్యాయని టిఎంసి ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ పని ముగియ పోతుందని ఇప్పటికే సగం సినిమా ప్రజలకు అర్థమైందని అన్నారు. 2029లో టిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వనమా విశ్వేశ్వరరావు, కట్ట కృష్ణార్జున రావు, లకావత్ గిరిబాబు, బానోత్ మనీషా లక్ష్మి, బానోత్ బాలాజీ నాయక్, బాణాల వెంకటేశ్వరరావు ,ముత్యాల సత్యనారాయణ, బొమ్మెర రామ్మూర్తి, లాల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నూతన ఎంపీడీవోగా పద్మ

### ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచుల సంఘం



**కారేపల్లి, జూన్ 22 (మనం న్యూస్) :** సింగరేణి మండల నూతన ఎంపీడీవోగా బి పద్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూ బాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఎంపీవోగా పనిచేసిన పద్మ ఇటీవల పదోన్నతిపై ఎంపీడీవో అయ్యారు. సింగరేణి ఎంపీడీవో గా ఛార్జ్ తీసుకున్న పద్మను సింగరేణి మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వివిధ జీపీల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,సూపర్డెంట్ రమేష్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావు,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్,జయసుధ,దండు ప్రవీణ్,కల్తీ భద్రం,వీరస్వామి,కాంగ్రెస్ నాయకులు మాలోత్ భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**వేంసూరు, జూన్ 22, (మనం న్యూస్)** మండల కేంద్రమైన వేంసూరు గ్రామంలో శివాలయం రోడ్డులో, గొల్ల బజారు ప్రాంతంలో సోమవారం నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లకు సర్పంచ్ ఎండి ఫక్రుద్దీన్ అలీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు. సీసీ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సుబ్లేడ్ గ్రామానికి ఆర్టీసీ బస్సును నాలుగుసార్లు పునరుద్ధరించాలి



**తిరుమలాయపాలెం జూన్ 22 (మనం న్యూస్)** సుబ్లేడ్ గ్రామానికి పూర్వము ఐదుసార్లు ఆర్టీసీ బస్సు తిరిగేది ఇప్పుడు ఆ సౌకర్యం లేక సుబ్లేడు గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్క గ్రామాలు బస్సు సౌకర్యం లేక ఆరోగ్యపరంగా విద్యా పరంగా ఉద్యోగపరంగాసౌకర్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని తిరుమలాయపాలెం మండలంలో సుబ్లేడ్ మేజర్ గ్రామపంచాయతీ అయినందున స్కూల్స్ హాస్పిటల్స్ పోస్టు ఆఫీసు వెటర్నరీ హాస్పటల ఉద్యోగులు విధి నిర్వహణలో బస్సు సౌకర్యం లేక విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలకు సమయానికి రాలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంపై సుబ్లేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో సుబ్లేడుకు నాలుగుసార్లు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించి పైన పేర్కొన్న వారందరి సౌకర్యార్థము పరిస్థితులను అర్థం చేసుకొని సుబ్లేడ్ గ్రామానికి ఆర్టీసీ బస్సును నాలుగుసార్లు వచ్చే విధంగా వేయాలని ఈరోజు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గారికి ఖమ్మం డిపో మేనేజర్ గారికి సుప్లేడు గ్రామ ప్రజలు ఆర్టీసీ సేవలు అందక ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని సుబ్లేడు గ్రామ మండల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో సుబ్లేడ్ గ్రామం మాజీ సర్పంచి భూక్య వీరన్న సిఐటియు మండల కార్యదర్శి వసుపంగు వీరన్న వినతి పత్రం ఇచ్చి ఆర్టీసీ బస్సును నాలుగుసార్లు పునరుద్ధరించాలని పై అధికారులకు విన్నవించారు ఈ సమస్య పట్ల డిపో మేనేజర్ గారు స్పందించి త్వరలో దీన్ని పునరుద్ధరిస్తామని వారు పేర్కొన్నారు

# ప్రజల కలలపై కన్నేసిన ప్లాట్ల మాఫియా..?

### ఈ ప్రభుత్వంలోనూ ఇందిరమ్మ కాలనీ ప్లాట్లకు ముగింపు ఉంటుందా..?

### బాధితుల్లో ఆందోళన... ప్రజల్లో ప్రశ్నలు




**ఖమ్మం రూరల్ జూన్ 22 (మనం న్యూస్)** నాయుడుపేట ఇందిరమ్మ కాలనీ ప్లాట్ల వ్యవహారం రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతుండటంతో బాధితుల్లో ఆందోళన పెరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ప్రచారం జరుగుతున్న ప్లాట్ల అమ్మకాల వ్యవహారం ఇప్పటికీ వివాదాలకే కేంద్రబిందువుగా మారడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్లాట్ల కొనుగోలు పేరుతో డబ్బులు చెల్లించిన పలువురు లబ్ధిదారులు తమకు న్యాయం ఎప్పుడు జరుగుతుందోనని ఎదురు చూస్తున్నారు. గతంలో జరిగిన లావాదేవీలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నప్పటికీ, ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో స్పష్టత రాలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. దొంగ నువ్వంటే... దొంగ నేను అన్నట్టుగా ఆరోపణలు ఈ వ్యవహారంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం, సోషల్ మీడియాలో ఆడియోలు, సందేశాలు వైరల్ కావడం మరింత గందరగోళానికి దారితీస్తోంది. అసలు బాధ్యులు ఎవరు..? డబ్బులు ఎవరికి చేరాయి..? ప్లాట్ల విక్రయాలకు అనుమతులు ఉన్నాయా..? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. అమాయక ప్రజలే బలవుతున్నారా..? ఇళ్ల కల నెరవేరుతుందనే ఆశతో డబ్బులు చెల్లించిన కుటుంబాలు ఇప్పుడు కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రాజకీయాలు, ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య అసలు బాధితుల సమస్య పక్కనపడిపోకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముగింపు ఎప్పుడు..? గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన ఈ వివాదానికి ప్రస్తుత ప్రభుత్వంలోనైనా ముగింపు లభిస్తుందా..? బాధితులకు న్యాయం జరుగుతుందా..? అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు ఉంటాయా..? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రచారంలో ఉన్న ఆరోపణలు, వైరల్ అవుతున్న ఆడియోలపై సంబంధిత అధికారులు, బాధ్యులు అధికారికంగా స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టిన తర్వాతే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీ ప్లాట్ల వ్యవహారం ఖమ్మం రూరల్ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

# వివోఏల భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### 10 లక్షల వ్యయంతో వివో ఏ భవన నిర్మాణం...



**తిరుమలాయపాలెం జూన్ 18 (మనం న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సంఘాల నెలవారి మీటింగులు వారి ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపకంగా ప్రతి గ్రామంలో వివో ఎస్ బిల్లింగ్ ను నిర్మించేందుకు ప్రభుత్వం పది లక్షల రూపాయల వ్యయంతో నూతన బిల్డింగ్ నిర్మాణానికి అంకురార్పణ చేసింది తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు గ్రామంలో వివో ఎస్ బిల్లింగ్ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కామల్ల సువార్త ఉప సర్పంచ్ చామకూరి రాజు ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ తో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్ కే సిలాస్ సహబ్, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా మహిళా సంఘాల అభ్యున్నతికి వివోఎస్ ను గ్రామ కంఠంలోని 120 గజాల్లో 10 లక్షల వ్యయంతో బిల్డింగును నిర్మిస్తుందని నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని గ్రామాలలోని. ప్రభుత్వం నిర్మించే వివో ఎస్ బిల్లింగ్ కి గ్రామ పాలకమండలి సహకరిస్తూ సర్పంచ్ లు దగ్గరుండి పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల సువార్త, ఉపసర్పంచ్ చామకూరి రాజు, వార్డు సభ్యులు చామకూరి రేణుక పసలాది ముత్తయ్య పప్పుల ఉపేందర్ పి ఆర్ ఏఈ ప్రఫుల్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మాధవి, ఏపియం సత్యనారాయణ రాజు, సీసీ వెంకన్న వివోఏలు మేకల కృష్ణవేణి, గోపోసు ఉపేంద్ర, పరికపల్లి స్రవంతి, గ్రామ పెద్దలు చామకూరి వెంకన్న నాతి సత్యనారాయణ చామకూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని నమ్మిన కేసీఆర్

**భారత దేశ చరిత్రలో రైతుకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్**

**అమలు కాని హామీలతో అన్ని వర్గాల వారిని మోసం చేసిన పార్టీ కాంగ్రెస్**

**రెండున్నర ఏళ్లు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదు**

**సర్ పై బూత్ లెవెల్ లో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి పని చేయాలి**

**పార్టీని అంటిపెట్టుకొని ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటాం**

**సర్ తో పాటుగా పార్టీ సభ్యత్వ నమోదు పై బూత్ లెవల్ లో పార్టీ శ్రేణులు పార్టీ చురుగ్గా పని చేయాలి**

**మధిర నియోజకవర్గ స్థాయి బి.ఆర్.యస్ పార్టీ సమావేశం లో మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**




**మధిర, జూన్ 22 (మనం న్యూస్) :** రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది అని నమ్మిన నాయకుడు, భారత దేశ చరిత్రలో రైతుకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని మాజీ ఎంపీ, బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నాడు మధిర లో యస్.ఆర్ కన్వెన్షన్ నందు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన బీ.ఆర్.యస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాత మధుసూదన్ లతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మాయ మాటలు మోసపు మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తరువాత అ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఎరువులు ఇచ్చే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లేదని రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తే ఆవేదన కలుగుతుందన్నారు. కేసీఆర్ పాలనలో ఎంపీగా పార్లమెంట్ లో పోరాడితే అప్పటి కేంద్ర మంత్రి స్వయంగా మా వద్దకు వచ్చి తెలంగాణ రైతాంగానికి ఎరువులు అందించారని ముందు చూపు ఉన్న కేసీఆర్ నాయకత్వం లో అనాడు రైతులకు ఎరువుల కొరత రాలేదని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలు కొనుగోలు చేసే దిక్కు కూడా లేదని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై చెపితే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం పై చెపుతుంది మధ్యలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మీ అందరి ఆశీర్వాదం తో నన్ను పార్లమెంట్ కి పంపిస్తే అనాడు కేంద్రం వద్ద కొనుగోలు చేయను అంటే కేసీఆర్ గారు ఢిల్లీ వచ్చి ధర్నా చేయడం తో పాటుగా పార్లమెంట్ సభ్యులం అందరం పార్లమెంట్ ను స్తంభింప చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు చేపించాం అని కేంద్రం మీదనే ఆధారపడకుండా రైతాంగం నుండి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. బీ.ఆర్.యస్ పదేళ్ల పాలనలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాభై వేల కోట్ల రూపాయల పైగా అభివృద్ధి జరిగిందని అదే సమయం లో మధిర నియోజకవర్గ వ్యాప్తంగా కూడా కోట్లాది రూపాయల అభివృద్ధి చేసిన ఘనత బీ.ఆర్.యస్ పార్టీదే అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్ పై అలానే పార్టీ సభ్యత్వ నమోదు పై బూత్ లెవెల్ లో పార్టీ శ్రేణులు చురుగ్గా పని చేయాలని కోరారు. కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, లీగల్ సెల్ నాయకులు తిరుమలరావు సహా పలువురు పాల్గొన్నారు.

# ఇసుక, కంకర, మట్టి, యాష్ రవాణా చేసే వాహనాల అజాగ్రత్త...

**అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపు: సిపిఐ**




**మధిర, జూన్ 22 (మనం న్యూస్) :** మధిర మున్సిపాలిటీ పరిధిలో అడ్డు, అదుపు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ప్రయాణికులను, ప్రజలను యతులకు గురి చేస్తూ, అతి వేగంగా వాహనాలను నడుపుతున్న ఇసుక, కంకర, మట్టి, యాష్ లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు కనీసం పై కప్పు లేకుండా వాహనాలను తోలటం వల్ల ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. వీరి అజాగ్రత్త వల్ల వారు తీసుకు వెళ్ళి మెటీరియల్స్ రోడ్ల మీద పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడి అనేక మంది క్షతగాత్రులు అవుతున్నారు. కొన్ని సందర్భములలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వాహనాల తోలకందారుల వల్ల జరిగేఇబ్బందులను గమనించి వారిపై తగు చర్యలు తీసుకొనవలసి నదిగా, ముఖ్యంగా ప్రతి వాహనం పై కప్పు ఉండే విధంగా పార్టీ పరంగా కోరుతున్నట్లు తెలియజేశారు. ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమానికి పిలుపునివ్వనున్నట్లు సిపిఐ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ రహీం , మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు ,మండల కార్యవర్గ సభ్యులు పంగా శేషగిరి, మంగళగిరి రామానుజం, సిరివెరు శ్రీను, చింతపట్ల కృష్ణ. నాగేశ్వరావు పాల్గొన్నారు.

## శతాదిక వృద్ధురాలి మృతదేహానికి నివాళు లర్పించిన సండ్ర వెంకటవీరయ్య



**నేలకొండపల్లి, జూన్ 22 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామానికి చెందిన శతాదిక వృద్ధురాలు పేరుబోయిన కౌసల్య మరణించడంతో వారి మృద్దేహానికి పూలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ తెల్లగొర్ల లింగస్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డు కౌన్సిలర్ భర్తపై పోలీసులకు ఫిర్యాదు

**ఖమ్మం రూరల్, జూన్ 22 (మనం న్యూస్)** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు కౌన్సిలర్ భర్త కొమరగిరి సుమన్‌పై సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. బాధితుడు మేకల ఉదయ్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో ఫోన్ చేసి తనను బెదిరిస్తూ “చంపేస్తాను, నీ అంత చూస్తాను” అంటూ అసభ్య పదజాలంతో దుర్భాషలాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అలాగే గతంలోనూ స్థల వివాదం నేపథ్యంలో ఇదే తరహా ఘటన చోటుచేసుకోవడంతో అప్పట్లో కూడా పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను కోరారు. దీనిపై సీఐ ముష్కరాజును వివరణ కోరగా ఫిర్యాదు అందిందని విచారణ చేస్తామన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## విత్తన మేళా



**ఎర్రుపాలెం, జూన్ 22 (మనం న్యూస్) :** ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు మరియు అపరాలలో మన మండలంలో అందుబాటులో వున్న అన్నీ విత్తనాలను ప్రైవేట్ డీలర్స్ మరియు సహకార సంఘాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ తెలిపారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది అదే విధంగా నానో యూరియా నానో డి ఏ పి కూడా అందుబాటులో ఉంటాయి కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా కోరారు.

## విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణ అవగాహన



**ఎర్రుపాలెం, జూన్ 22 (మనం న్యూస్) :** మాదక ద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా క్యాంపెయిన్‌లో భాగంగా ఎర్రుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణపై ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించాను ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థులకు ఎస్సై వివరించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపిఓ



**ఎర్రుపాలెం, జూన్ 22 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలను ఎంపీఓ టి కృష్ణ కృష్ణ సోమవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు భోజనశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు పాఠశాలలోని వంటశాలను పరిసరాలను అధ్యాపకులతో కలిసి పరిశీలించారు పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరమేశ్వరి అధ్యాపకులు ఉపాధ్యాయులు గ్రామ కార్యదర్శి ఏలేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆశా జ్యోతి ఫౌండేషన్ సహకారంతో ఖమ్మంపాడు విద్యార్థులకు

**ఉచితంగా స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ**



**మధిర, జూన్ 22 (మనం న్యూస్) :** మధిర మండలం యు ఖమ్మంపాడు విద్యార్థినీ, విద్యార్థులందరికి ఆశాజ్యోతి ఫౌండేషన్ వారు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ అందించటం అభినందనీయమని గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మేలు చేకూరేలా వేలాది రూపాయలు ఖర్చు పెట్టి బ్యాగులు నోటు పుస్తకాలు అందించటం హర్షించదగిన పరిణామమని ఈ సందర్భంగా ఆశాజ్యోతి ఫౌండేషన్ భాగస్వాములు కోన లక్ష్మీ మోహన్ రావు కి ప్రభుత్వ ఉపాధ్యాయులు వాసిరెడ్డి రామ్మోహన్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం కూడా మా పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకొచ్చిన ఆశాజ్యోతి ఫౌండేషన్ వారికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ బి మాణిక్యమ్మ గ్రామ ఉపసర్పంచ్ దొండపాటి ఉషారాణి ఉపాధ్యాయులు ఆర్ బ్రహ్మారెడ్డి, ఎండి జమీర్, వి లక్ష్మారెడ్డి, వి లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 22 (మనంప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామూహిక సమస్యలను శ్రద్ధగా విని, ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిగణించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వెంటనే పరిష్కరించగల అంశాలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి సమస్య వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజా సేవలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు . ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణిలో అందిన పలు వినతులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యల నిమిత్తం ఎండార్స్ చేశారు.

**ప్రజావాణిలో దరఖాస్తులలో ముఖ్యమైనవి...**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి చెందిన వేపల లక్ష్మి తాను ఇంజినీరింగ్ పూర్తి చేశానని, భర్త అనారోగ్యంతో బాధపడుతుండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, ఇద్దరు పిల్లల సంరక్షణ బాధ్యత తనపై ఉందని పేర్కొంటూ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ పోస్టు కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ ఉపాధి కల్పన అధికారికి తగు చర్యల నిమిత్తం ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి చెందిన షేక్ సఫియా తాము నివాసం ఉంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని, వర్షాకాలంలో వర్షపు నీరు ఇంట్లోకి చేరుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్కు తగు చర్యల నిమిత్తం ఎండార్స్ చేశారు.

దమ్మపేట మండలం మల్లారం మోడల్ కాలనీకి చెందిన మోదంపరుపు సత్యవతి తాము నిరుపేద కుటుంబానికి చెందినవారమని, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్కు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం రామచంద్రునిపేట గ్రామపంచాయతీకి చెందిన గ్రామస్తులు తమ గ్రామ పరిధిలోని చెరువులు, వాగుల్లో చేపల వేట ద్వారా జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు. గతంలో గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి గ్రామపంచాయతీ పేరుతో కొనసాగిందని, నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు నేపథ్యంలో రామచంద్రునిపేట గ్రామపంచాయతీ ఏర్పడినందున ఆ గ్రామపంచాయతీ పేరుతో కొత్త మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఈ వినతిని పరిశీలించిన కలెక్టర్ జిల్లా మత్స్యశాఖ అధికారికి తగు చర్యల నిమిత్తం ఎండార్స్ చేశారు.

పాల్వంచలోని టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో పార్ట్టైమ్ తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న విజయనిర్మల, పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆరుగురు విద్యార్థులు తెలుగు సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించలేదనే కారణంతో తనను విధుల నుండి తొలగించారని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర పాఠశాలల్లో ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులను తొలగించలేదని, తనకు న్యాయం చేసి తిరిగి విధుల్లో కొనసాగేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్సీఓకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు వదలక మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య...!

**– బిఆర్ఎస్ హయాంలో, అభివృద్ధి జరగనప్పుడు 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన బీ-ఫామ్ మీద ఎందుకు పోటీ చేసినట్టు**

**– మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్..!!**

**ఇల్లందు, జూన్ 22 (మనం న్యూస్) :** అధికార దాహంతో మత్తు వదలక మాట్లాడుతున్న కోరం కనకయ్య, ఆనాడు కేసీఆర్, ఇల్లందు ప్రాంతానికి నిధులు మంజూరు చేయలేదని అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని అసలు అభివృద్ధి జరగనప్పుడు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్, నుండి బీ-ఫామ్ తెచ్చుకొని ఎందుకు పోటీ చేశారని మాజీ ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ని విమర్శించే స్థాయి నీది కాదన్నారు. ఇల్లందు నియోజకవర్గాన్ని ఎడారి ప్రాంతంగా మార్చి సీతారామ ప్రాజెక్టును తరలించకొని పోతుంటే కనీసం నోరు మెదపకుండా నేటి వరకు అసెంబ్లీలో కూడా మాట్లాడకుండా మొద్దు నిద్ర పోతుంది మీరు కాదా అన్నారు. ఇల్లందు బస్సు డిపో కి వెళ్లి నూతన సర్వీసును ప్రారంభిస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్నారు కానీ ఆ బస్ డిపో మంజూరు చేసింది ఎవరని ప్రశ్నించారు. ఇల్లందులో జె.కె. కాలేజీలో నిర్మితమవుతున్న వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసింది బిఆర్ఎస్ కాదన్నారు. మీరు చేసే అభివృద్ధిపై చర్చకు సిద్ధమాని ఛాలెంజ్ విసిరారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఉద్యమ నాయకులు దేవిలాల్ నాయక్, పట్టణ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ జేకే శ్రీను, మాజీ కౌన్సిలర్ తోట.లలిత శారద, పట్టణ మాజీ ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, పట్టణ నాయకులు పాబోలు కిరణ్ పాల్గొన్నారు.

# ఇంటింటికీ సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అధికారం లోకి రాగానే అర్హులైన ప్రతి పేదవానికి ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తోందని గుర్తుచేశారు. 'గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత మా ప్రభుత్వానిదే. ఈ ఏడాది కూడా నియోజకవర్గానికి 2,000 చొప్పున ఇళ్లు కేటాయించాం. ఇంకా ఎవరైనా అర్హులు ఉండి ఇళ్లు రాకుంటే మా దృష్టికి తీసుకురండి, వారికి తప్పకుండా మంజూరు చేస్తాం' అని హామీ ఇచ్చారు. పేద పిల్లల ఉన్నత చదువుల కోసం ఫీజు రీఇంబర్స్మెంటు పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కింద వంద రోజుల పని కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. పేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతే వైద్యం కోసం ఇల్లు, భూమి, బంగారం అమ్ముకునే దుస్థితి రాకూడదనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఏకంగా రూ.10 లక్షలకు పెంచామని డిప్యూటీ సీఎం తెలిపారు. దీని ద్వారా పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందుతోందన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అహర్నిశలూ శ్రమిస్తోందని కొనియాడారు. ఐదేళ్లలో డ్వాక్రా మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, కేవలం రెండున్నర ఏళ్లలోనే రూ.67,000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని వెల్లడించారు. వడ్డీ లేని రుణ పరిమితిని సైతం రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు. 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా.. స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయించి, మహిళలనే ఆ బస్సులకు యజమానులను చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది' అని గర్వంగా ప్రకటించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, మరియు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వివరించారు. మిగతా పార్టీలలాగా కాంగ్రెస్ ఉపన్యాసాలకే పరిమితం కాదని, మహిళలకు రాజకీయంగా అత్యున్నత అవకాశాలు కల్పించిన చరిత్ర తమదేనని గుర్తుచేశారు. దేశానికి ఇందిరా గాంధీని ప్రధానిగా, సోనియా గాంధీని యూపీఏ చైర్పర్సన్గా, దేశ రాజధాని ఢిల్లీకి షీలా దీక్షిత్ను ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. సమాజంలో సగభాగమైన మహిళల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మహిళా నాయకురాళ్లు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. గత పదేళ్లుగా పార్టీ కోసం రోడ్లపైకి వచ్చి, ధర్నాలు, ఉద్యమాలు చేసిన ప్రతి ఒక్క మహిళా నాయకురాలికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కష్టపడిన వారి వివరాలు జిల్లాల వారీగా తమ వద్ద ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు అందరికీ సముచిత గౌరవం, పదవులు దక్కేలా చూసే బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నేను (ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క) తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే, ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో మహిళలు చురుగ్గా పాల్గొని, అర్హుల ఓట్లు పోకుండా చూడాలని కోరారు. పార్టీ వ్యవస్థ మరింత బలోపేతం కావడానికి ప్రతి బూత్ లెవెల్ కమిటీలోనూ మహిళలకు కీలక ప్రాధాన్యత కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, శాసనసభ్యులు రామదాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం,, పువాళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సన్న రకాల వరి సాగుకు ప్రోత్సాహం..

**రైతులకు అందుబాటులో నాణ్యమైన విత్తనాలు**

**43 రైతు వేదికల వద్ద విత్తన మేళాల నిర్వహణ : జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు**

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 22(మనం ప్రతినిధి):** ప్రస్తుత వానాకాలం సీజన్లో సన్న రకాల వరి సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందేందుకు, నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులను అందుబాటులో ఉంచేందుకు జిల్లాలోని 43 రైతు వేదికల వద్ద మంగళవారం నుండి ఈ నెల 29వ తేదీ వరకు విత్తన మేళా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల వరి విత్తనాలు అయిన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-7715, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-1638 రకాల సాగు ద్వారా రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలతో పాటు బహిరంగ మార్కెట్లో మెరుగైన ధరలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు సన్న రకాల వరి సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విత్తన మేళా కార్యక్రమంలో భాగంగా పప్పుధాన్యాలు, కూరగాయల పంటలకు సంబంధించిన మేలు రకం విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ, యూరియా తదితర వ్యవసాయ ఉత్పాదకాలను కూడా రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు వేదికల వద్ద సహకార సంఘాలు, తెలంగాణ సీడ్స్ సంస్థ, గుర్తింపు పొందిన విత్తన విక్రయ డీలర్లు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో బీపీటీ-5204 విత్తనాలు 17,509 క్వింటాళ్లు, ఆర్ఎన్ఆర్-15048 విత్తనాలు 3,118 క్వింటాళ్లు, హెచ్ఎంటీ సోనా 1,913 క్వింటాళ్లు, జై శ్రీరామ్ 2,599 క్వింటాళ్లు, కేఎన్ఎం-7715 విత్తనాలు 327.5 క్వింటాళ్లు, డబ్ల్యూజీఎల్-44 విత్తనాలు 4,052.3 క్వింటాళ్లు, కేఎన్ఎం-1638 విత్తనాలు 3,200 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే నానో యూరియా 2,165.5 లీటర్లు, నానో డీఏపీ 1,664 లీటర్లు, యూరియా 16,000 మెట్రిక్ టన్నులు జిల్లాలో సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని రైతులందరూ తమ సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి లబ్ధి పొందాలని కోరారు. మరిన్ని వివరాల కోసం వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# బీఎల్ఓ విధుల నుంచి అంగన్‌వాడీ టీచర్లను మినహాయించాలి

- అంగన్‌వాడీలకు 'ఎన్నికల విధుల' సెగ!
- అంగన్‌వాడీలపై 'బీఎల్ఓ' భారం.. మూతపడే దిశగా కేంద్రాలు!
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ (ఏఐటీయూసీ ) నాయకులు




**కొత్తగూడెం టౌన్ జూన్ 22 (మనం న్యూస్):** జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లకు అదనంగా కేటాయించిన బీఎల్ఓ (బూత్ లెవల్ ఆఫీసర్) విధులను తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ (ఏఐటీయూసీ ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌లో అధికారులను కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు .?సహాయకులు లేక సతమతం..?ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లాలోని దాదాపు 50 శాతానికి పైగా అంగన్‌వాడీ కేంద్రాలలో గత కొన్నేళ్లుగా హెల్పర్లు (సహాయకులు) లేరని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల టీచర్లే అటు బోధనతో పాటు ఇటు కేంద్రాల నిర్వహణ పనులను కూడా ఒంటరిగా చూసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వారికి అదనంగా ఓటర్ల జాబితా సవరణ వంటి బీఎల్ఓ విధులను అప్పగించడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు.?పౌష్టికాహారం, ముందస్తు విద్యకు ఆటంకం ?టీచర్లు ఎన్నికల విధుల్లో నిమగ్నం కావడం వల్ల కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు అందాల్సిన పౌష్టికాహార పంపిణీతో పాటు, ప్రీ-స్కూల్ బోధన పూర్తిగా కుంటుపడుతోందని వారు తెలిపారు. ప్రభుత్వంలో పంచాయతీరాజ్, ఉపాధి హామీ , విద్యా శాఖ వంటి ఇతర శాఖల సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ, కేవలం అంగన్‌వాడీ టీచర్లపైనే ఈ భారాన్ని నెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు.

**కనీస సౌకర్యాలు లేవు..**

బీఎల్ఓ విధులకు సంబంధించి ఎలాంటి అలవెన్సులు ఇవ్వకపోగా, ఆన్‌లైన్ పనుల కొరకు కనీసం ట్యాబ్‌లు లేదా మొబైల్ ఫోన్లు కూడా సమకూర్చలేదని మండిపడ్డారు. కావున, ఉన్నతాధికారులు మరియు ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి అంగన్‌వాడీ టీచర్లను బీఎల్ఓ విధుల నుండి మినహాయించాలని, లేనిపక్షంలో మాతా శిశు సంరక్షణ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు.

# ఎస్సీ రైతుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయం ముట్టడి



**కొత్తగూడెం టౌన్ జూన్ 22 (మనం న్యూస్ ) :** కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్ కులాల (ఎస్సీ) రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు, ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కో-కన్వీనర్ వేల్పుల భాస్కర్ పాల్గొని రైతుల సమస్యలపై తన గళాన్ని వినిపించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో దశాబ్దాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఎస్సీ రైతులు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు అమలు కావాల్సిన చోట, ఎస్సీ రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు పూర్తిస్థాయిలో దూరమవుతున్న పరిస్థితి నెలకొందన్నారు.

వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, రుణ సదుపాయాలు మరియు ఇతర ప్రభుత్వ సహాయాలను ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీ రైతులకు కూడా సమానంగా అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, పోడు భూముల సమస్యల కారణంగా రైతులు నిరంతరం అభద్రతాభావంతో జీవిస్తున్నారని, సాగు చేస్తున్న భూములపై హక్కులను గుర్తించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిలో ఎస్సీ రైతుల పాత్ర కీలకమని, వారి ఆర్థిక మరియు సామాజిక స్థితిగతులను మెరుగుపరచడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో మాదిగ జేఏసీ అధ్యక్షులు చదలవాడ సూరి, సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్, జిల్లా నాయకులు కృపాకర్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు, అలాగే పెద్ద సంఖ్యలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ రైతులు పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వానికి నిరసన ద్వారా తెలియజేశారు.

# విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కొత్తగూడెం టౌన్ జూన్ 22 (మనం న్యూస్)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగక్రిష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు బుక్స్, యూనిఫాం పేరుతో వేలకు వేలు దండుకున్నారని అన్నారు. ఈ పాఠశాలల మీద అధికారుల పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మండల విద్యా అధికారులకు ముడుపుల రూపంలో చెల్లిస్తున్నారు వారు ఆరోపించారు. పాఠ్యపుస్తకాలు , ఫీజులు కట్టని విద్యార్థులను తరగతులకు అనుమతించకుండా వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారని వారు వాపోయారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మరుగుదొడ్లు లేక కొందరు విద్యార్థులు బయటికి వెళ్తున్నారని ఒకవేళ ఉన్నా కూడా పనిచేయడం లేదని అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రోజుకు గడుస్తున్నప్పటికీ పాఠ్యపుస్తకాలు యూనిఫాం అందించలేదని వెంటనే వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్ , రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కేస సందీప్ , నాయకులు వినీల్ తదితరులు పాల్గొన్నారు.

మంద. నాగక్రిష్ణలి
ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు
భద్రాద్రి కొత్తగూడెం
(6301647631)

# మనం కొత్తగూడెం



కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## నీటి సరఫరా నిలిపివేత నోటీసు

**- మిషన్ భగీరథ ఎం బి (గ్రిడ్) డివిజన్, కొత్తగూడెం**

**కొత్తగూడెం టౌన్ జూన్ 22 (మనం న్యూస్) :** కుమ్మరిగూడెం వద్ద గల ఇంటేక్ వెల్ వద్ద రా వాటర్ పంపింగ్ మెయిన్ లీకేజీ మరమ్మతు పనుల నిమిత్తం మూడు రోజులు నీటి సరఫరా నిలిపివేయబడుతుంది. నిలిపివేత వ్యవధి: నుండి: మంగళవారం, 23.06.2026 వరకు: గురువారం, 25.06.2026 ప్రభావిత ప్రాంతాలు: 4 నియోజకవర్గాలు, 3 యు ఎల్ బి పినపాక, అశ్వరావుపేట, ఇల్లందు, కొత్తగూడెం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలు పనులు పూర్తయిన వెంటనే గురువారం, 25.06.2026 నాటికి నీటి సరఫరా పునరుద్ధరించబడుతుంది. క్షేత్రస్థాయి అధికారులకు సూచన: నీటి సరఫరా నిలిపివేత సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత గ్రామ పంచాయతీలు మరియు స్థానిక అధికారులు స్థానిక వనరుల ద్వారా నీటిని సరఫరా చేయుటకు (బోర్లు, చేతిపంపులు, ట్యాంకర్లు మొదలగునవి) తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాము. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , ఎం.బి (గ్రిడ్) డివిజన్, కొత్తగూడెం

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం టౌన్ జూన్ 22 (మనం న్యూస్) :** కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్ బస్తీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య జీవితంలో అత్యంత విలువైన సంపద అని, ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి విద్య కీలకమని పేర్కొంటూ, విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## రైతు వేదికల్లో నేటి నుంచి విత్తనమేళా

### - వ్యవసాయ అధికారి శంభో శంకర్

**పాల్వంచ, జూన్ 22(మనం న్యూస్):** నేటి(మంగళవారం )నుంచి వారం రోజుల పాటు విత్తనమేళ కొనసాగుతుందని వ్యవసాయ శాఖ పేర్కొంది. ప్రభుత్వం బోనస్ ప్రకటించిన వరి విత్తనాలు రైతు వేదికల్లో అందుబాటులో ఉంచడంతో పాటుగా కంది, పెసర, కూరగాయ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి శంభో శంకర్ తెలిపారు. రైతు వేదికల్లో స్థానిక విత్తన డీలర్ ల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నానో యురియా, నానో డీఏపీ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతు సోదరులు ఎక్కువ మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ జీవిఆర్

### - మహిళ సాధికారతే లక్ష్యం
### - అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం



**పాల్వంచ, జూన్ 22 (మనం న్యూస్):** ప్రభుత్వ పథకాలతో పాటు మహిళా సాధికారత, సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పౌష్టికాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం నగరపాలక సంస్థ పాల్వంచ 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు ( జీవిఆర్) పేర్కొన్నారు. 47వ డివిజన్ పరిధి ఎస్ ఆర్ పురం కాలనీ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన శ్రీమంతం కార్యక్రమానికి హాజరైన మడివి శ్రావణి గర్భిణీ మహిళను ఆశీర్వదించారు. అట్టహాసంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవిఆర్ మాట్లాడుతూ.. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొంటూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సిబ్బంది సిహెచ్ రమాదేవి, శ్రావణి, దేవి, యూత్ సభ్యులు మేడిద రూపస్, సెనగ శ్రీను, అల్లి ప్రేమ్, వల్లమల్ల సందీప్, భరద్వాజ్, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## వైటిపిఎస్ ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించాలి : టీజీ పీఈ జేఏసీ

### - జెన్కో ప్లాంట్లను జెన్కో ఉద్యోగులచే నడపాలి
### - 4వ రోజుకు చేరిన నిరసన



**పాల్వంచ, జూన్ 22(మనం న్యూస్):** యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్ ) కోల్ హ్యాండలింగ్ ప్లాంట్ ( సిహెచ్ పి ), యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ( ఏ హెచ్ పి ) ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ పనుల కోసం ఆహ్వానించిన టెండర్ ప్రతిపాదనను వెంటనే విరమించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పేర్కొంది. టెండర్ ను రద్దు చేయాలని కోరుతూ.. జేఏసీ చేపట్టిన దీక్ష సోమవారం నాటికి 4వ రోజుకు చేరింది. టీ ఈ ఈ జేఏసీ ఆధ్వర్యంలో కేటీపీఎస్ పాండురంగాపురం సెంటర్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి, పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. జెన్కో ప్లాంట్లను జెన్కో ఉద్యోగులతోనే నడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఉమామహేశ్వరరావు, సీతారాం రెడ్డి, ముత్యాల రాంబాబు, ధర్మపురి నాగేశ్వరరావు, హరీష్, మహేష్, భాగ్యరాజ్, పావని, రామకృష్ణ జాదవ్, సమీర్, సాయిని కోటేశ్వరరావు, ప్రకాష్, హరీష్, రవి, అమీన్, కోటేశ్వరరావు, జయభాస్కర్, సుభాని, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా కట్టలు అందించాలి

- బేషరతుగా 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయాలి
- అడ్డగోలుగా పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి
- అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలి
- మోసం చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి




**పాల్వంచ, జూన్ 22(మనం న్యూస్):** రైతాంగ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సి ఆర్ భవన్ సిపిఐ కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సోమవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రైతాంగం పై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు రైతులకు శాపంగా మారాయని విమర్శించారు. రైతాంగానికి వ్యవసాయ సీజన్ ప్రారంభ దశలో సరిపడినన్ని ఎరువులు, విత్తనాలు, బ్యాంకు రుణాలు అందించకుండా రైతుకు వ్యతిరేకమైన చట్టాలను అమలు చేస్తూ దోపిడీ వ్యాపారులకు కార్పొరేటు కంపెనీ యజమానులకు అనుకూలంగా చట్టాలను అమలు చేస్తున్నారని రైతు పండించిన దాన్యం కొనుగోలు విషయంలో కూడా కొన్ని రకాల సన్న వరి ధాన్యం మాత్రమే కొంటామని వాటిని కూడా కొనుగోలు విషయంలో తేమశాతం, తాలు రకరకాల ఆంక్షలు విధించి పది నుండి 13 కేజీల వరకు తారం తీస్తూ మిల్లర్లు రైతులను దగా చేస్తున్నారని, పాలకులు అడ్డగోలుగా ఎరువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ అన్ని రకాల సరుకుల ధరలు పెంచి రైతుల, సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను మానుకొని వెంటనే వ్యవసాయ సీజన్లో రైతాంగానికి సరిపడినన్ని ఎరువులు, విత్తనాలు,బ్యాంకు రుణాలు సబ్సిడీ ద్వారా అందించాలి. రైతులకు శాపంగా మారిన యూరియా యాప్ ను రద్దుచేసి రైతులకు సరిపడా యూరియాను ఇవ్వాలని, రెండు లక్షల రుణమాఫీని ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలన్నారు. రైతులకు పంటల బీమా పథకానికి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి తక్షణమే అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్ముతూ రైతులను మోసం చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా సాగు చేస్తున్న భూమి అంతటికి ఒకే దఫా రైతు ఖాతాలో జమ చేయాలని, రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పు శెట్టి రాహుల్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వైయస్ గిరి, శనిగారపు శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు వీసంశెట్టి పద్మజ, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బానోత్ రవి, వాడే లక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి భానోత్ రంజిత్, ఏ ఐ టి యు సి నాయకులు ఎస్ ఏ రహిమాన్, 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, ఎనిమిదవ డివిజన్ ఇంచార్జ్ కాకటి రవీందర్, ప్రజాసంఘాల నాయకులు బాదావత్ శ్రీనివాస్, జర్పుల కిషన్, ఎడవల్లి కృష్ణ, లింగస్వామి, లాల్ పాషా, భూక్య హుస్సేన్, సర్వయ్య, ఎస్కే గౌస్, ఎండీ జానీ, కాసిం, మాలోత్ సక్రు, ధర్మసోత్ రాందాస్, ఆదిలక్ష్మి, సంజీవరావు, కోమటి శ్రీను, తాటి నాగరాజు, ఆదినారాయణ, ఆర్ రామాచారి రాజమ్మ,వెంకటమ్మ, పూలమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

# పాల్వంచలో '2 టౌన్' పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె.అహ్మద్
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం



**పాల్వంచ, జూన్ 22(మనం న్యూస్):** పాల్వంచ పట్టణంలో 'టూ టౌన్' పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె.అహ్మద్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కోరారు. సోమవారం జిల్లా ఎస్పీని ఆయన కార్యాలయంలో కలిసి, వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణంలో రోజురోజుకూ జనాభా పెరుగుతుండటంతో పాటు వివాదాలు, ఆకతాయిల ఆగడాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం లక్షకు పైగా జనాభా కలిగిన పాల్వంచ పట్టణంలో నేరాల సంఖ్య పెరుగుతోందని, తరచూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పట్టణంలోని పలు బార్లు, మద్యం దుకాణాల వద్ద రాత్రి వేళల్లో ఘర్షణలు జరుగుతున్నాయని, యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాల్వంచ పట్టణానికి ఒకే ఒక్క పోలీస్ స్టేషన్ ఉండటంతో శాంతిభద్రతల పర్యవేక్షణ, కేసుల దర్యాప్తు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు సిబ్బందిపై పరిపాలనా భారం అధికమవుతోందని అహ్మద్ వివరించారు. పట్టణాన్ని టౌన్-1, టౌన్-2 పోలీస్ స్టేషన్ల పరిధిగా విభజిస్తే జనాభా సమానంగా పంపిణీ కావడంతో పాటు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. పాల్వంచలో టూ టౌన్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత వేగవంతమైన పోలీస్ సేవలు అందుతాయని విజ్ఞప్తి చేశారు.

# దమ్మపేట ప్రధాన రహదారి డివైడర్ పై మొక్కలు నాటనున్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జూన్ 22:(మనం న్యూస్ ):** దమ్మపేట పట్టణ సుందరీకరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కాలుష్యాన్ని తగ్గించడానికి సుమారు రెండు కిలోమీటర్ల పొడవు ఉన్న ప్రధాన రహదారి డివైడర్ పై మొక్కలు నాటే కార్యక్రమం 23వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఎం.పి.డి.ఓ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్నది అని, ఈ కార్యక్రమానికి దమ్మపేట ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి అని సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీ గాయత్రీ ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర గురు జీ ఆహ్వానం మేరకు ఆశ్రమంను సందర్శించిన పాలక వర్గ సభ్యులు తదనంతరం ఆశ్రమం వద్ద ప్రధాన రహదారి డివైడర్ పై మొక్కలు వేయడానికి గోతులను తీయించారు. ఇటీవల డివైడర్ పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి





శ్రీనివాసరెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే, తదనంతరం ఎండాకాలం దృష్ట్యా మొక్కలు వేసే పనిని నిలుపదల చేసిన అధికారులు వర్షాకాలం ఆరంభమై వర్షాలు పడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన వన మహోత్సవంలో దమ్మపేట ప్రధాన రహదారి డివైడర్ పై మొక్కలు వేసే కార్యక్రమంకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీనివాసరావు, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత రామారావు, పసుమర్తి కుసుమాంబ, బద్దె వెంకటలీల రాంబాబు, పూనెం పోలమ్మ షేక్ గోరె, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, గ్రామస్తులు చిన్నశెట్టి గోపి, రొయ్యల కుమార్, సిబ్బంది వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన విజయవంతం చేయండి!!

**– జిల్లా రైతు బంధు**
**మాజీ చైర్మన్ రావు జోగేశ్వరావు**

**దమ్మపేట, జూన్ 22(మనం న్యూస్ ) :** 23 తేదీన మంగళవారం మధ్యాహ్నం1:00 గంకు అశ్వారావుపేట నియోజకవర్గ బూత్ ఇంచార్జిలు సభ్యత్వ నమోదు పై ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేసేందుకు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,అశ్వారావుపేట పట్టణం లోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అవుతు న్నారు.ఈ కార్యక్రమా నికి అతిధులుగా పువ్వాడ అజయ్ కుమార్,మాజీ మంత్రివర్యులు వద్దిరాజు రవిచంద్ర ,రాజ్యసభ సభ్యులు,నామా నాగేశ్వరరావు, మాజీ లోక్ సభ సభ్యులు,తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్సీ ,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి తాతా మధు సూదన్,ఎమ్మెల్సీ రేగా కాంతారావు,మాజీ ఎమ్మెల్యే మాజీ జిల్లా అధ్యక్షులు. ఉప్పల వెంకటరమణ, అశ్వారావు పేట ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు,దిండిగల రాజేందర్ మాజీ జిల్లా అధ్యక్షులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ తదితరులు హాజరు అవుతున్నారు.కావున ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ బూత్ ఇంచార్జిలు,మండల సమన్వయ కర్తలు,ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు తప్పకుండా హజరు అయి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎల్ ఎస్ సీ ఎస్ చైర్మన్ రావు జోగేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు.



# సామాజిక స్పృహ కలిగిన నేత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ : వానపాకుల

**– పాల్వంచలో ఘనంగా**
**విజయ్ పుట్టినరోజు వేడుకలు**

**పాల్వంచ, జూన్ 22(మనం న్యూస్):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి, సామాజిక స్పృహ కలిగిన నేతగా టీవీకే అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి జోసెఫ్ విజయ్ అతి కొద్దికాలంలోనే పరిపాలనా దక్షితతో ముందుకు సాగుతున్నారని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ వారసుల వ్యవస్థాపక అధ్యక్షులు వానపాకుల రాంబాబు పేర్కొన్నారు. సోమవారం ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో దళపతి విజయ్ జన్మదిన వేడుకలు రాంబాబు ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. రాంబాబు మాట్లాడుతూ.. తమిళనాడు రాజకీయాల్లో అతికొద్ది కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన విజయ్ ప్రజల హృదయాల్లో గొప్ప నేతగా కీర్తించబడ్డారని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి విజయ్ సేవలు అనిర్వచనీయమన్నారు. అఖిలపక్ష నేతలు పాల్గొన్న వేడుకల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ బుడగం నాగేశ్వరరావు, తెదేపా నాయకులు, డెకరేషన్ సంఘ బాధ్యులు కత్తి శ్రీను, కత్తి వెంకట్, కొంపటి శివ, ఎస్.కె రఫీ, చర్మకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి, సుజాతనగర్ మాదిగ హక్కుల సంఘం మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఇరుగు రాజు, పెద్ద ఎత్తున మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.




# అశ్వారావుపేట

**అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి**

## వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

**– సర్పంచ్ పగడాల**



**దమ్మపేట, జూన్ 22: (మనం న్యూస్ ):** వర్షాకాలంలో మురుగు కాలువల వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, 12వ వార్డు సభ్యురాలు దాసరోజు సరిత రామారావు సోమవారం జే.సి.బి సహాయంతో 12వార్డు పరిధిలోని వీధుల్లో చెత్త, పూడిక తీయించి మురుగునీరు సక్రమంగా ప్రవహించే విధంగా డ్రైయిన్లు తీయించారు. వర్షాకాల వ్యాధులు మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్, వైరల్ జ్వరాలు, కలరా, శ్వాసకోశ అంటువ్యాధులు ఫ్లూ వంటివి కేసులు పంచాయతీ పరిధిలో నమోదు కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నాం అని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చిన్నశెట్టి గోపి, పగడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ జెడ్పిటిసి పైడి,దొడ్డాకుల రాజేశ్వరరావు



**దమ్మపేట, జూన్ 22 (మనం న్యూస్) :** అశ్వరావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీలో కీలక నేతలుగా ఉన్న దమ్మపేట మండలానికి చెందిన దమ్మపేట మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, దొడ్డకుల. రాజేశ్వరరావు,సోమవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. వారిద్దరూ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు.దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ రమేష్,కి లేఖ ద్వారా వారి రాజీనామా పత్రాన్ని పంపారు. వీరిద్దరూ మండలంలో బలమైన నాయకులుగా ఉన్నారు. మండల క్రియాశీలక రాజకీయాల్లో పైడి వెంకటేశ్వరరావు,తనదైన ముద్ర వేసుకున్నారు.గత 40 సంవత్సరాలు నుండి.పైడి వెంకటేశ్వరరావు,పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా పదవులు ద్వారా దమ్మపేట మండల ప్రజలకు దగ్గరగా ఉన్నారు.అలాగే దొడ్డాకుల రాజేశ్వరరావు,కూడా దమ్మపేట మండలంలో బలమైన నాయకుడుగా గుర్తింపు పొందారు ఆయన కూడా ప్రభుత్వపరంగా పార్టీ పరంగా ఆయనకు వచ్చిన అవకాశాన్ని మండల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు.వీరిద్దరూ రాజీనామా ను ధ్రువీకరించారు.తుమ్మల అడుగుజాడల్లో నడుస్తాం. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పైడి వెంకటేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు,భవిష్యత్తులో మేము మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,అడుగుజాడల్లో నడుస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతు లకు విత్తన మేళా

**అశ్వారావుపేట, జూన్ 22(మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం మేరకు 23.06.2026 నుండి 30.06.2026 వరకు అశ్వారావుపేట, నారాయణపురం రైతువేదికలలో విత్తన మేళా నిర్వహించబడనుంది.ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు, అపరాలు , నానో యూరియా, నానో డి ఏ పి అందుబాటులో ఉంటాయి. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది.కావున రైతు సోదరులు , ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా వ్యవసాయ శాఖ తెలిపింది.

మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## మూడ విశ్వాసాల దుశ్చర్యాలను ఖండించిన సిపిఎం

**భద్రాచలం,, జూన్ 22( మనం న్యూస్):** రెండు నెలల వ్యవధి లోనే ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందితే సానుభూతి చూపించాల్సింది పోయి, మృతదేహాలను ఇంటికి తీసుకురావద్దు అంటూ హుకుం జారీ చేసి ఇంటి ప్రధాన గేటు కి తాళం వేసి గైరాజు అయిన యజమాని వైఖరిపై సిపిఐఎం తీవ్రంగా మండిపడింది. ఈ మేరకు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ బి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు స్థానిక ప్రజల ద్వారా ఇంటి యజమానితో చరవాణిలో మాట్లాడి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అప్పటికి సదురు యజమాని వినకపోవడంతో తనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఎంతో పురోగతి చెందుతున్న ఈ రోజుల్లో మృతదేహాల సెంటిమెంట్ పేరుతో ఇంట్లోకి రానికపోవడం దుర్మార్గమని అన్నారు. ఇటువంటి ఘటనలు ఇటీవల పెరిగిపోవటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. జీవించి ఉన్నప్పుడు ఒకే కుటుంబ సభ్యులాగా కలిసి ఉండే ఇంటి యజమాని దుదుష్టశాత్తు అద్దెకు ఉన్నవారు మరణిస్తే మైల పేరుతో దూరం పెట్టడం మానవ సంబంధాలకే ప్రమాదమని అన్నారు. దూడల సాయి ప్రకాష్ కుటుంబానికి సిపిఎం ఎప్పుడు అండగా ఉంటుందని అవసరమైతే వారి మృతదేహాలను ప్రజల సందర్శనార్థం సిపిఐఎం కార్యాలయంలో ఉంచడానికి ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. మూడ విశ్వాసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు సెమినార్లు సదస్సులు నిర్వహించాలని కోరారు. మరొక 15 రోజుల్లోనే తండ్రి ఉద్యోగం పొందనుండా దూడల సాయి ప్రకాష్ కుటుంబం రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి సిపిఐ ఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని అన్నారు.



## మానవత్వం చాటుకున్న జ్యూడిషల్ కోర్ట్ జడ్జి శివ నాయక్

**భద్రాచలం క్రైమ్, జూన్ 22 (మనం న్యూస్):** జ్యూడిషల్ కోర్ట్ లో ఎవిడెన్స్ చెప్పడానికి వచ్చిన తాత మాధవిలత అను మహిళా ఈ మధ్యనే గర్భాశయ ఆపేరేషన్ చేయించుకోవడం వలన, కోర్టు మెట్లు ఎక్కలేక పోవడాన్ని కోర్టు కానిస్టేబుల్ బాబు ద్వారా పరిస్థితి ని అర్థం చేసుకుని కోర్టు హాలు నుండి క్రిందికి దిగి ఎవిడెన్స్ తీసుకున్న జడ్జి వి శివనాయక్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. వీరితో పాటు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ శ్రీధర్ కూడా ఉన్నారు. వీరి మంచి మనసుని పలువురు అభినందనలు వ్యక్త పరుస్తున్నారు. ఆ మహిళా సంతోషం తో న్యాయమూర్తి కి కృతజ్ఞతలు చెప్పుకున్నది.



## ఏజెన్సీ భూచట్టాలు చట్టాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**భద్రాచలం జూన్ 22 (మనం న్యూస్):** ఏజెన్సీ కోర్టుల పనితీరుపై సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం, గిరిజన అభ్యుదయ భవన్ నందు ఏజెన్సీ భూచట్టాలు, భూసమస్యలు భూభారతి చట్టం, ఏజెన్సీ కోర్టుల పనితీరుపై సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భూమి రత్న అవార్డు గ్రహీత తెలంగాణ రైతు,వ్యవసాయ కమిషన్ సభ్యులు భూ చట్టాల న్యాయ నిపుణులు భూభారతి చట్టం రూపకర్త భూమి సునీల్ కుమార్, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ ఈఅటవీ చట్టాల పై ఆదివాసి ప్రజలకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## జనరల్ సర్జన్‌ని ఏర్పాటు చేయాలి

- ప్రశాంత్ డాక్టర్ని నిరాకరించాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌లకి సిబ్బందికి రక్షణ కల్పించాలి
- సిపిఐ ఎంఎల్ మాసలైన్ పార్టీ

**భద్రాచలం, జూన్ 22 (మనం న్యూస్):** భద్రాచలం ఏరియా వైద్యశాలలో జనరల్ సర్జన్ ని ఏర్పాటు చేయాలి,ప్రశాంత్ డాక్టర్ని నిరాకరించాలి,ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ లకి సిబ్బందికి రక్షణ కల్పించాలి అని జనరల్ సర్జన్ ని ఏర్పాటు చేయాలి అని సిపిఐ ఎంఎల్ మాసలైన్ పార్టీ ఐటీడీఏ ఏవో కి వినతి పత్రం అందజేసిన సిపిఐ ఎంఎల్ మాసలైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల సరిహద్దు అయిన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జన్ లేకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు వైద్యం అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, చిన్న వైద్యానికి కూడా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని వారు అన్నారు. జనరల్ సర్జన్ ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యం అందించాలని వారన్నారు. గతంలో పనిచేసిన ప్రశాంత డాక్టర్ ప్రైవేటు హాస్పటల్కి రిఫర్ రాస్తున్న సందర్భంలో ఆయనని తీసేసిన మరల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని ప్రభుత్వాన్ని మానుకోవాలని పేద ప్రజలకు న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంత్ డాక్టర్ వచ్చిన ప్రతి పేషెంట్ ని బయటకు రాసి ప్రవేట్ ఆసుపత్రి నుండి కమిషన్ పొందేవారని ఆరోపణలు ఉన్నప్పటికీ ఆయనని వేరే ఆసుపత్రికి పంపించిన, మరల భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని చూస్తున్నా ప్రశాంత్ డాక్టర్ని నిరాకరించాలని వారు అన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో స్టాప్ నర్సలకి సిబ్బందికి రక్షణ కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజుల కిందట సిబ్బందిపై మద్యం మత్తులో దాడి చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదని వారన్నారు సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రక్షణ కల్పించాలని వారు అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేయాలని డాక్టర్ నియమించాలని రద్దీగా ఉన్న ఆసుపత్రిలో సరైన సిబ్బందిని డాక్టర్లని నియమించాలని వారు అన్నారు లేని ఎడల జ్రూ×మీా మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సరైన సిబ్బందిని డాక్టర్ నియమించేంతవరకు పోరాటం నిర్వహిస్తారని వారు తెలిపారు. కంటి ఆపరేషన్ చేయడానికి పరికరాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ పీవో గారు స్పందించి కంటి ఆపరేషన్ మెషిన్ ని త్వరగా రిపేర్ చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యను వెంటనే పరీక్షించాలి:సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**భద్రాచలం, జూన్ 22 (మనం న్యూస్ ):** ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సంబంధిత అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు వారికి సంబంధించిన వివిధ సమస్యల గురించి నేరుగా ప్రజావాణిలో విన్నవించుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు.సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలతో పాటు రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు నిరుద్యోగులకు సంబంధించిన వినతి పత్రాలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో నిరుద్యోగులు వారికి సంబంధించిన సమస్యల గురించి పరిష్కరించాలని అలాగే పలు రకాల సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాకాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ తోట రవికుమార్, ఆర్ అండ్ బి డి ఈ సతీష్ , భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యాన్ని అరికట్టాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా పార్టీ ఆధ్వర్యంలో ఐటిడిఏ పిఓకు ఫిర్యాదు

**దుమ్ముగూడెం జూన్ 22 (మనం న్యూస్):** ఏజెన్సీ మండలమైన దుమ్ముగూడెం లో మద్యం దందాను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం ఐటిడిఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు సాయి అన్న మాట్లాడుతూ మండలంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్న విషయంపై జిల్లా కలెక్టర్, ఐ టి డి ఏ పి ఓ, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అ ధికారులు స్పందించలేదని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో విచ్చలవిడిగా కిరాణా షాపుల్లో మద్యం విక్రయాలు అడ్డు అదుపు లేకుండా నడుస్తున్నాయని ఈ అక్రమ మద్యం అమ్మకాలు అధికారులకు తెలిసే జరుగుతుందని ఆయన అనుమానాన్ని వ్యక్తం చేశారు. మండలంలో మూడు లైసెన్స్ షాపులు ఉన్నప్పటికీ ఒకటి మాత్రమే షాపులో మాత్రమే విక్రయాలు జరుగుతున్నారని మిగతా రెండు షాపులనుండి ఆటో, వ్యాన్లు మీద తరలించి కిరాణా షాపులకు, పక్క రాష్ట్రమైన సతీష్ఘడ్ వర్ష రాష్ట్రానికి కారుల మీద, ద్విచక్ర వాహనాల మీద అక్రమంగా మద్యం తరలిస్తున్నారని తెలిపారు. గిరిజన చట్టాలకు విరుద్ధంగా అమాయక గిరిజనులను అడ్డం పెట్టుకొని బినామీలు పేర్లతో పాటలు పాడి లక్షల కోట్ల రూపాయలు ఈ వ్యాపారంలో దోచుకుంటున్నారని ఆరోపించారు. మండలంలో లైసెన్స్ లేని బెల్టు షాపులను రద్దుచేసి నిబంధనలు ఉల్లంఘించిన మద్యం షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ ప్రశాంత్,మండల నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలకు నిలయం కమలాపురం

- మూతబడిన అంగన్‌వాడీ కేంద్రం
- చదువులకు దూరమైన చిన్నారులు
- రహదారి లేక అవస్థలు









**చర్ల, జూన్ 22 (మనం న్యూస్) :** చర్ల మండలం పెద్దమిడిసిలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని కమలాపురం గ్రామం సమస్యలకు నిలయంగా మారింది. పూర్తి అటవీప్రాంత గ్రామం కావడంతో ప్రభుత్వం వీరి అభివృద్ధిపై దృష్టిసారించడం లేదనే చెప్పాలి. దశాబ్దాల క్రితం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా నుండి వచ్చిన గిరిజనులు ఇక్కడ స్దిర నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటంతో ఏపని చేపట్టాలన్నా అటవీప్రాంత మోకాలడ్డుతోంది. అటవీశాఖ అభ్యంతరాలతో ప్రభుత్వం ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆటంకంగా మారింది.

కమలాపురం గ్రామంలో 14 ఇల్లు ఉండగా సుమారు 64 మంది జనాభా నివసిస్తున్నారు. ఇండ్లు, జనాభా తక్కువ ఉండటంతో ఈ గ్రామంపై ప్రభుత్వం సీతకన్ను వేసిందనే విమర్శలు ఉన్నాయి. గ్రామం ఏర్పడి రెండున్నర దశాబ్దాలవుతున్నా నేటి వరకు రహదారి సౌకర్యం లేదు. గీసరెల్లి సమీపంలోని మట్టి రోడ్డు నుండి సుమారు రెండు కిలోమీటర్లు బండ్ల బాట ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది. వర్షం పడితే ఈ మార్గం బురదమయంగా మారుతుంది. అక్కడి గిరిజనులకు ఏదయినా అనారోగ్య సమస్యతలెత్తితే డోలీ మోత తప్పదు. బురదలో అష్టకష్టాలు పడి ప్రదాన రహదారిపైకి చేరుకోవాల్సిందే. గ్రామంలోని అంతర్గత రహదారుల పరిస్దితి కూడా అద్వాన్నంగా ఉంది. వర్షాకాలం ఇక్కడి వారి బాదలు వర్ణనాతీతం. రిజర్వ్ ఫారెస్ట్ గ్రామం పేరుతో మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణంకు అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదు. దీంతో గ్రామంలో రెండు సోలార్ ఆదారిత రక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటు చేసారు. అవి తరచుగా మరమ్మత్తులకు గురవుతుండటంతో గ్రామస్తులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఉన్న చేతిపంపులు కూడా సరిగా పనిచేయడం లేదు. ఈ విషయమై ఇటీవల "మనం" లో త్రాగునీటి సమస్యపై వార్తా కథనం ప్రచురించడంతో అదికారులు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. మూలనపడ్డ మోటార్లను మరమ్మత్తులు చేయించే పనిలో ఎంబి అదికారులు నిమగ్నమైనారు. గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ ను చిన్న రేకుల షెడ్డులో



నిర్వహిస్తున్నారు. ఇటీవల గ్రామంలో అంగన్‌వాడీ ఈడు పిల్లలు ఇద్దరే ఉన్నారన్న సాకుతో సెంటర్ ను మూసేసారు. ఉన్న ఇద్దరు పిల్లలకు నెలకు రెండు మార్లు సదరు అంగన్‌వాడీ టీచర్ పౌష్టికాహారం అందచేసి మిగతా రోజులలో పెద్దమిడిసిలేరు అంగన్‌వాడీ కేంద్రంలో తన సేవలను కొనసాగిస్తోంది. గ్రామంలో 36 మంది బడిఈడు పిల్లలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల లేకపోవడం గమనార్హం. దీంతో ఎక్కువ మంది పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. వీరిలో అనేక మంది పశువుల కాపరులుగా, పెద్దలకు వ్యవసాయ పనులకు సహకరిస్తున్నారు. కొద్దిమంది విద్యార్థులు చర్ల, పెద్దమిడిసిలేరు ఆశ్రమ పాఠశాలలో చదువులను కొనసాగిస్తున్నారు. గ్రామంలో ఐటిడిఏ ద్వారా పాఠశాలను ఏర్పాటి తమ పిల్లలకు చదువులను అందుబాటులోకి తీసుకురావాలని గిరిజనులు కోరుతున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యం వందలాది గ్రామాలు పూర్తి రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్నప్పటికీ అక్కడి ప్రభుత్వం రహదారులు, త్రాగునీరు, విద్యుత్, సెల్ టవర్, పాఠశాలను ఏర్పాటు వంటి కనీస మౌళిక సదుపాయాలను అందిస్తోందని గుర్తుచేసారు. ఇక్కడి అటవీశాఖ అదికారులు మాత్రం ఏపని చేపట్టినా రిజర్వ్ ఫారెస్ట్ పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటుంన్నారని గిరిజనులు వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం కూడా తమ లాంటి వలస గ్రామాలను ఛత్తీస్‌ఘడ్ తరహా అభివృద్ధి పనులను చేపట్టి తమ జీవితాలలో వెలుగులు నింపాలని ఇక్కడి గిరిజనం కోరుకుంటోంది.



# నేటి నుండి రైతు వేదికలలో విత్తన మేళా

- మండల వ్యవసాయ అదికారిణి లావణ్య



**చర్ల, జూన్ 22 (మనం న్యూస్) :** నేటి నుండి మండలంలోని చర్ల, సత్యనారాయణపురం, తేగడ రైతు వేదికలలో విత్తన మేళ నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అదికారిణి ఎస్ లావణ్య తెలిపారు. ఈ విత్తన మేళాలో ప్రభుత్వం సిఫారసు చేసిన సన్నరకం విత్తనాలు బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, డబ్ల్యుజిఎల్ 44, హెచ్ఎంటి, జై శ్రీరామ్, కేఎన్ఎం 7715 రకం విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వీటితో పాటు నానో యూరియా, నానో డిఏపి అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. మండల రైతాంగం ఈ అవకాశం సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేసారు.

మనం



## చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

# రైతు సమస్యలపై ఏఐకేఎస్ ఆందోళన

పెంచిన ఎరువులు, ఇంధన ధరలను తగ్గించాలి

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



**చర్ల, జూన్ 22 (మనం న్యూస్) :** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన నిర్వహించి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం మురళి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో కనపర్తి ఈదయ్యలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు అడ్డగర్ల తాతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువులు, డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువులు ధరలు పెరగడం వలన రైతులపై అదనపు భారం పడుతోందని గుర్తు చేశారు. ఈ భారాన్ని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. క్షేత్రస్థాయిలో రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగించేలా లాక్ మార్కెట్ కు దారితీస్తున్న యూరియా యాప్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి రైతులకు పాత పద్ధతిలోని సులభంగా యూరియా అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వానాకాలం పంటల సాగు ఖర్చులకు ఉపయోగపడేలా అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పెట్టుబడి సాయం మొత్తాన్ని ఎటువంటి వాయిదాలు లేకుండా ఒకే దఫాలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నగదును రైతు ఖాతాలో నేరుగా జమ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంటల రుణమాఫీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, రెండు లక్షల రూపాయలకు పైగా ఉన్న పంట రుణాలను కూడా పూర్తిస్థాయిలో మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీరికి కొత్త రుణాలు పొందేలా అర్హత కల్పించాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వలన రైతుల నష్టపోకుండా వారిని కాపాడేందుకు ప్రభుత్వమే భీమా ప్రీమియం చెల్లించి ఒక నిర్దిష్టమైన సమగ్ర పంటల భీమా పథకం రూపొందించాలని కోరారు. కష్టపడి పండించిన ప్రతి గింజను పూర్తిస్థాయిలో ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఈ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తరుగు, తేమ పేరిట రైతులను ముంచే దళారీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు, నాణ్యతలేని నకిలీ పురుగుమంద అమ్మకాలు చేపట్టి అన్నదాతల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేటు వ్యాపారులపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఇటువంటి వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి శిక్ష విధించాలని విజ్ఞప్తి చేసారు. వర్షాకాలం సమీపించి సాగు ప్రారంభమైన తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి కారణంగా వ్యవసాయం భారంగా మారి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారని ఆవేద వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి వ్యవసాయాన్ని నమ్ముకున్న ప్రతి రైతుకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెంచిన ఎరువులు, ఇంధన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య, సహాయ కార్యదర్శి కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కోడిరెక్కల రాజారావు, కల్లూరి సీతారాములు, కట్టం నాగేశ్వరరావు, ఏడుకొండలు, నరసింహారావు, రమణ, రామారావు, సత్యనారాయణ అనీల్, లక్ష్మీపతి, నానాజీ, రవి, శ్రీను, చుక్కయ్య, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మనం



పినపాక

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## గ్రామపంచాయతీలపై అవినీతి ఆరోపణలు సరికాదు

**– ఆధారాలు ఉంటే చూపించండి.. మేము లెక్కలు చూపించడానికి సిద్ధం**

**– జానంపేట సర్పంచ్ పూనం ఉమా మహేశ్వరి ఆవేదన**



**మణుగూరు (పినపాక), జూన్ 22(మనం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తున్న సర్పంచులపై కొందరు గుత్తేదారులు అసత్య ఆరోపణలు చేస్తూ గిరిజన సర్పంచులను మానసికంగా వేధించడం బాధాకరమని జానంపేట గ్రామ సర్పంచ్ పూనం ఉమా మహేశ్వరి అన్నారు. సోమవారం జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో చేపడుతున్న ప్రతి పనిని గ్రామసభ తీర్మానాల ఆధారంగానే నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామసభలో ఆదాయ, వ్యయ వివరాలను కార్యదర్శి పూర్తిగా చదివి వినిపించిన తర్వాతే సభ్యుల సంతకాలు తీసుకుంటున్నామని చెప్పారు. పంచాయతీ పనులకు సంబంధించిన అన్ని రికార్డులు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎవరైనా వివరాలు కోరితే చూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వివరాలు అడిగినా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే, గ్రామాభివృద్ధికి దోహదపడే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అయితే కొంతమంది గుత్తేదారులు ఎంబీ (మెజర్‌మెంట్ బుక్)లు లేకుండా బిల్లులు పాస్ చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని, అలాంటి బిల్లులను ఏ విధంగా చెల్లించాలో జిల్లా కలెక్టర్ స్పష్టం చేయాలని కోరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కొందరు పత్రికల ద్వారా అసత్య ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ఆమె, కావాలనే తమపై దుష్ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనైన ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. గిరిజన సర్పంచులు ఉన్న ప్రాంతాల్లో ఇటువంటి వేధింపులు చేయడం తగదని పేర్కొన్న ఆమె, మీడియా ప్రతినిధుల పట్ల తమకు గౌరవం ఉందని, ఎప్పుడైనా వచ్చి పంచాయతీ రికార్డులను పరిశీలించవచ్చని తెలిపారు. ప్రజలకు, మీడియాకు అవసరమైన సమాచారాన్ని పారదర్శకంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కాజా హుస్సేన్, ఉప సర్పంచ్ రాజేష్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ఆపరేషన్స్)

**ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలి**

**వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు**

**ఎల్.వి సూర్యనారాయణ**




**మణుగూరు, జూన్ 22(మనం న్యూస్):** మణుగూరు ఏరియాలో డైరెక్టర్ (ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కేసిహెచ్పి పీకేఓసి-2 గనులను సందర్శించారు. క్షేత్రస్థాయి లో బొగ్గు ఉత్పత్తి రవాణా ప్రక్రియను వారు పరిశీలించారు. మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి యంత్రాల పని గంటలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అలాగే, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని, నాణ్యమైన బొగ్గుని ఉత్పత్తి చేసి వినియోగదారులకు సరఫరా చేయాలని సూచించారు. 2026-27 ఆర్థిక సం మణుగూరు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 96.26 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు సమిష్టి కృషి చేసి రక్షణతో కూడిన ఉత్పత్తిసాధించాలన్నారు. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని, గనుల్లో చేరే వర్షపు నీటిని బయటకు పంపడానికి అవసరమైన అన్ని రకాల పంపులను, మోటార్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో లో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ. పికేఓసి-2 డిప్ ప్రాజెక్ట్ (ప్రకాశం ఖని ఓపెన్ క్యాస్ట్ -2) వేలం వేయడం జరిగిందని, ఈ ప్రాజెక్ట్ సింగరేణికే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మణుగూరు ఏరియాలో మరో 15-20 సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే మణుగూరు ఓసీ విస్తరణ ప్రాజెక్ట్ భూసేకరణ జరుగుతుందని వారు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల ఏకపక్ష ఫీజుల పెంపుపై చర్యలు తీసుకోవాలి

**– పుస్తకాల బలవంతపు అమ్మకాలపై విచారణ జరపాలి**

**– జిల్లా కలెక్టర్ అంకిత్ కి వినతి పత్రాన్ని అందజేసిన కర్నె. బాబురావు**



**మణుగూరు, జూన్ 22(మనం న్యూస్):** పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం, పాఠశాల విద్యా నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అంకిత కి వినతి పత్రం అందజేశారు. ఫిర్యాదులో కొన్ని ప్రధాన అంశాలు ఫిర్యాదు ఏకపక్ష ఫీజుల పెంపు పాఠశాల విద్యా నిబంధనల ప్రకారం ఫీజు పెంచే ముందు తల్లిదండ్రుల కమిటీ ఆమోదం, ఐజూా అనుమతి తప్పనిసరి. అయినా మణుగూరు మండల పరిధిలోని పలు ప్రైవేట్ స్కూళ్లు 25% నుండి 50% వరకు ఏకపక్షంగా ఫీజులు పెంచుతున్నాయి. నోటీసు బోర్డులో ఫీజుల ప్రదర్శన లేదు విద్యాహక్కు చట్టం సెక్షన్ 13(1) ప్రకారం ప్రతి స్కూల్ నోటీసు బోర్డుపై ఫీజు వివరాలు పెట్టాలి. కానీ కొన్ని పాఠశాలలు దీన్ని పాటించకుండా ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నాయి. పుస్తకాల బలవంతపు అమ్మకాలు కొన్ని పాఠశాలలు నిర్దిష్ట పుస్తక స్టాళ్లతో కుమ్మక్కై తల్లిదండ్రులను అక్కడే పుస్తకాలు కొనాలని బలవంతపెడుతున్నాయి. మార్కెట్ ధర కంటే 2-3 రెట్లు అధికంగా వసూలు చేస్తున్నాయి. దీనివల్ల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్నె బాబురావు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు అనుమతి లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. పుస్తక స్టాళ్లతో కుమ్మక్కైన స్కూళ్లు, స్టాళ్లపై విచారణ జరిపి లైసెన్సులు రద్దు చేయాలి. అన్ని పాఠశాలల్లో ఫీజుల వివరాలను నోటీసు బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించేలా ఆదేశాలు జారీ చేయాలి. జిల్లా విద్యాశాఖ అధికారి 19 జూన్ 2026న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం స్కూల్ యూనిఫాం, స్టడీ మెటీరియల్, పుస్తకాలను స్కూళ్లలో అమ్మకూడదన్న నిబంధనను కఠినంగా అమలు చేయాలి. విద్యను వ్యాపారంగా మార్చకుండా, తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అన్నపూర్ణ కంపెనీపై రైతుల ఆగ్రహం..

**హామీలతో నష్టాల ఊబిలోకి నెట్టారంటూ ఆవేదన**

**– 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్న హామీ.. 3 క్వింటాళ్లు కూడా రాని పరిస్థితి**

**– ఇన్సూరెన్స్ పేరుతో మభ్యపెట్టి రైతులను నష్టపరిచారని ఆరోపణలు**

**– అనధికార రిటన్ సీడ్స్ నియంత్రించాలని ఆదివాసి జేఏసీ డిమాండ్**






**కరకగూడెం, జూన్ 22(మనం న్యూస్):** హామీలతో నమ్మించి సాగు చేయించిన అన్నపూర్ణ విత్తన కంపెనీ తీరుతో తాము తీవ్రంగా నష్టపోయామని కరకగూడెం మండలంలోని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి నుంచి దిగుబడి వరకు అన్ని బాధ్యతలు తామే తీసుకుంటామని చెప్పిన కంపెనీ ప్రతినిధులు, చివరకు తమను అప్పుల ఊబిలోకి నెట్టారని రైతులు ఆరోపిస్తున్నారు. కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ.. రెండో పంట సాగు కోసం గ్రామానికి వచ్చిన కంపెనీ ప్రతినిధులు ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని, ఎకరానికి రూ.70 వేల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, పెట్టుబడి కూడా కంపెనీయే భరిస్తుందని, పంటను తామే కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వారి మాటలు నమ్మి 10 ఎకరాల్లో సాగుకు సిద్ధమయ్యానని తెలిపారు. అన్నపూర్ణ కంపెనీ పేరుతో విత్తనాలు ఇస్తామని చెప్పి జేకే సీడ్‌కు చెందిన విత్తనాలు అందించారని ఆరోపించారు. భూములను సిద్ధం చేసి నాట్లకు ఏర్పాట్లు చేసినప్పటికీ, కంపెనీ ప్రతినిధులు నాలుగు ఎకరాల్లో మాత్రమే నాట్లు వేయించారని, మిగిలిన ఆరు ఎకరాల్లో సాగు చేయొద్దని చెప్పారని వాపోయారు. దీంతో సాగుకు సిద్ధం చేసిన భూమి నిరుపయోగంగా మారిందని, అందులో కౌలు భూమి ఉండడంతో ముందుగా చెల్లించిన కౌలు డబ్బులు కూడా నష్టపోయానని తెలిపారు. సాగు చేసిన పంటలోనూ కంపెనీ చెప్పిన స్థాయిలో దిగుబడి రాలేదని, ఎకరానికి 10 క్వింటాళ్లు వస్తుందని చెప్పగా మూడు క్వింటాళ్లు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పద్మాపురం గ్రామానికి చెందిన కోర గట్ల విశ్వనాథం మాట్లాడుతూ.. కంపెనీ ఇచ్చిన హామీలను నమ్మి సాగు చేపట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ వ్యవహారంపై అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తామని చెప్పి అనంతరం అలాంటి సౌకర్యం లేదని చెప్పడం బాధాకరమని రైతులు తెలిపారు. ఇప్పటికే అప్పులు పెరిగిపోయాయని, తమ సమస్యలను పరిష్కరించకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వస్తుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆదివాసి జేఏసీ అధ్యక్షులు గొగ్గల కృష్ణ మాట్లాడుతూ.. అనధికారికంగా మండలంలోకి వస్తున్న రిటన్ సీడ్స్ (వరి, మొక్కజొన్న, మిర్చి తదితర విత్తనాలు) వల్ల రైతులు నష్టపోతున్నారని, వాటిని తక్షణమే నియంత్రించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేయకపోతే ఆదివాసి రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

**వ్యవసాయ అధికారి చటర్జీ స్పందన:**

ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి చటర్జీ ని మనం న్యూస్ చారవాణిలో వివరణ కొరగ ఇప్పటి వరకు సంబంధిత రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందలేవని అన్నారు. అలాగే రైతుల వద్ద విత్తనాలు విక్రయించిన సమయంలో రసీదులు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే పరిశీలించి నా పై స్థాయి అధికారులకు తెలియపరచి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## డిడిఆర్‌ఎఫ్ శిక్షణను పర్యవేక్షించిన మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి



**అశ్వాపురం, జూన్ 22 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు మండలంలోని తుమ్మల చెరువు వద్ద జరుగుతున్న డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిడిఆర్‌ఎఫ్) శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి సందర్శించారు. శిక్షణా శిబిరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి అందుతున్న శిక్షణ తీరును పర్యవేక్షించారు. విపత్తుల సమయంలో ప్రజలను రక్షించడంలో, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో డిడిఆర్‌ఎఫ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. శిక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ ఎల్లయ్య , పోలీస్ అధికారులు, డిడిఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు సమస్యలు పై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

**- మండల కో ప్రసార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్..**

**- ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుష్మిత..**



**ఆళ్లపల్లి జూన్ 22 (మనం న్యూస్):** ఆళ్లపల్లి మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, అదేవిధంగా మండలంలో జరగవలసిన అభివృద్ధి పనుల కొరకు మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుష్మితాలు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలైన గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు తాగునీటి సదుపాయాలు, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఇతర స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసి ప్రీతి పనులు వెంటనే జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అతహార్, సతీష్, ఎన్ శ్రీను పానుగంటి మంగ పద్మ, శైల, నరసింహారావు, అఖిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కరకగూడెం మండలంలో విత్తన మేళా నిర్వహణ - రైతులకు ఆహ్వానం



**కరకగూడెం, జూన్ 22(మనం న్యూస్):** ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారీ చటర్జీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.కరకగూడెం మండల పరిధిలోని అనంతారం, బట్టుపల్లి రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు అవసరమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని అధికారులు సూచించారు.రైతులందరూ విత్తన మేళాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పెంచిన ఎరువులు, డీజిల్, పెట్రోల్ ధరలు తక్షణమే తగ్గించాలి

**-సీపీఐ అనుబంధ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**



**బూర్గంపహాడ్, జూన్ 22(మనం న్యూస్):** అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన పిలుపులో భాగంగా పెంచిన ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ అనుబంధ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దపు సుబ్బారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్రం పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే బాధ్యత కేంద్రమే వహించాలని డిమాండ్ చేశారు. యూరియా యాప్ను రద్దుచేసి రైతుభరోసా మొత్తంగా ఒకే దఫాలో జూన్ 30లోగా రైతుల ఖాతాల్లో జమచేయాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించి పంటల ఖర్చుకు ఉపయోగపడేలా అమలుచేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులను విక్రయించే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి శిక్షించాలని, పంటల రుణమాఫీ రూ.2లక్షలకు పైగా చేయాలని, పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలుచేయాలని, రైతులు పండించే ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, గ్రామాల్లో వ్యవసాయ అధికారులు విస్తృతంగా పర్యటించి ఏ విత్తనాలు వేయాలి... ఏ సమయంలో ఏ పంట వేయాలో పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్కు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బర్ల వెంకటేశ్వర్లు, వీవీబీ చారి, దాసరి మల్సూర్, లోకిరెడ్డి శంకర్రెడ్డి, తోకల శ్రీను, కుంజా నాగరాజు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల వలన నిండు ప్రాణం బలి

**- కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**

**అంబులెన్స్ వెళ్లడానికి కూడా దారిలేని పరిస్థితి**

**- పురుగుల మందు తాగి చావు బతుకుల్లో ఉన్న వ్యక్తిని చేతులపై మోసుకు వచ్చిన వైనం**

**- మనిషి ప్రాణం ఇసుక విలువ కూడా చేయదా**

**- తీవ్ర ఆగ్రహంలో ప్రజలు**









**మణుగూరు, జూన్ 22(మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని మణుగూరు- ఏటూరి నాగారం ప్రధాన రహదారిలోని రామానుజ వరం గ్రామంలో నిర్వహించే ఇసుక ర్యాంపు మనుషుల ప్రాణాలను బలిగొనే యమపాశాలుగా తయారయ్యాయి. ఇసుక ర్యాంపు నిర్వాహకులు వారి ర్యాంపుకు వచ్చే లారీలకు సరైన పార్కింగ్ ఏర్పాటు చేయకపోవడంతో నడి రోడ్లపై వారి లారీలను పార్కింగ్ చేస్తున్నారు. దీనివలన రోడ్డుపై ప్రయాణం చేసే మిగతా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు నుంచి మూడు గంటల మేర ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. ప్రజల ప్రాణాలతో లెక్క లేనట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఇసుక ర్యాంపుల లారీల వలన ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. అయినా సరే అధికారులకు గాని, ఇసుక ర్యాంపుల నిర్వాహకులు గాని ఇదేమీ పట్టదు. ధనార్జనే ధ్యేయంగా సాగుతున్నారు. సంబంధిత అధికారులు కూడా వీరికి వత్తాసు పలుకుతూ జేబులు నింపుకుంటున్నారే తప్ప ప్రమాదాలను అరికట్టే ఆలోచనలు మాత్రం చేయడం లేదు. తాజాగా మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారి సాంబాయి గూడెం-రామానుజవరం మధ్యలో ఇసుక లారీలకు పార్కింగ్ లేక నడి రోడ్డుపై లారీలను నిలుపుదల చేయడంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇదే సమయంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో డైలీ వేస్ కూలి పనులు నిర్వహించే పినపాక మండలం గడ్డి గూడెం గ్రామానికి చెందిన వంశీ (33) గడ్డి మందు సేవించాడు. దీంతో అక్కడే ఉన్న తనతో పని చేసే తోటి కార్మికులు 108 ద్వారా మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఇదే సమయంలో ట్రాఫిక్ జామ్ కావడంతో అంబులెన్స్ వెళ్లే దారి లేక దిక్కు తోచని స్థితిలో తోటి కార్మికులు వంశీని చేతులపై మోసుకొని వచ్చారు. ఈ సంఘటన చూపరులందర్నీ కంటతడి పెట్టించింది. ఇంత చేసిన ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లే లోపు వంశీ ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అయినా సరే అధికారంలో మాత్రం ఎలాంటి చలనం లేదు.దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో మండిపడుతున్నారు. ఇసుకపై ఉన్న శ్రద్ధ మనుషుల ప్రాణాలపై ఉండదా అంటూ ప్రశ్నిస్తున్నారు.

# సేవ్ మణుగూరు కోసం నిరాహార దీక్ష

**ఓసీ-2 డిప్ సెట్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా చర్యలు తీసుకోవాలి**

**కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**మణుగూరు, జూన్ 22(మనం న్యూస్):** సేవ్ మణుగూరు ఉద్యమం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన నిరాహార దీక్షకు కార్మిక సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సింగరేణి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మణుగూరు ప్రాంత భవిష్యత్తు సింగరేణి అభివృద్ధితో ముడిపడి ఉందని అన్నారు. ఓసీ-2 డిప్ సెట్ బ్లాక్ను సింగరేణికి కేటాయించే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బ్లాక్ సింగరేణికి వస్తే వేలాది మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు మణుగూరు ప్రాంత ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని పేర్కొన్నారు.సింగరేణి సంస్థ తెలంగాణ అభివృద్ధికి వెన్నెముక వంటిదని, సంస్థ ఒక్కో ప్రాజెక్టును కోల్పోతే తెలంగాణ అంధకారంలోకి నెట్టబడే పరిస్థితులు ఏర్పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ రంగం, ఉపాధి అవకాశాల పరంగా సింగరేణి పాత్ర ఎంతో కీలకమని చెప్పారు.మణుగూరు మనుగడను రక్షించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. సింగరేణి విస్తరణ, కొత్త ప్రాజెక్టుల సాధన, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.నిరాహార దీక్షలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంత అభివృద్ధి కోసం ఓసీ-2 డిప్ సెట్ బ్లాక్ను సింగరేణికి అప్పగించాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, ఏఐటియు సి బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్, సిబిఐ రాష్ట్ర నాయకులు సర్ రెడ్డి పుల్లారెడ్డి, దుర్గాల సుధాకర్ సింగరేణి కార్మికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని పలువురు నాయకులు ప్రకటించారు.

## మల్లెలమడుగు గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



**అశ్వాపురం, జూన్ 22 (మనం న్యూస్):** మండలంలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో పెండింగ్ సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ మచ్చా నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు అవసరమైన సౌకర్యాల విస్తరణతో పాటు పెండింగ్లో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి, తూము రాఘవులు, బచ్చు వెంకటరమణ, బేతం రామకృష్ణ, బారాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

# ఇల్లందు శాసనసభ్యులు పర్యటన

## ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు









**టేకులపల్లి జూన్ 22( మనం న్యూస్ ) :** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి, బిల్లుడుతండా, చంద్రు తండా, కొత్త తండా గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గారికి హారతులు, డీజే మోతలు, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే గారు లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గూడులేని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ రూ.5,00,000 ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటి కలను నెరవేర్చుతున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని పేర్కొన్నారు.తమకు సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కోరం కనకయ్య గారికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం అందించడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టమైంది.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు లక్కినేని శ్యామ్, ఎం మ్,పి,డి ఓ రవీందర్ మార్కెట్ చైర్మన్ రాంబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్,హౌసింగ్ ఏ ఇ గణేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా నిలిపివేత నోటీసు

### - మిషన్ భగీరథ ఎంబీ (గ్రిడ్) డివిజన్ అధికారులు.

**టేకులపల్లి జూన్ 22( మనం న్యూస్) :** మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎం బి ( గ్రిడ్ ) డివిజన్ అధికారి కొత్తగూడెం ప్రకటనలో ఇలా తెలియజేశారు. కుమ్మరిగూడెం వద్ద గల ఇంటేక్ వెల్ వద్ద రా వాటర్ పంపింగ్ మెయిన్ లీకేజీ మరమ్మతు పనుల నిమిత్తం మూడు రోజులు నీటి సరఫరా నిలిపివేయబడుతు ంది.నిలిపివేత వ్యవధి:ది :23.06.2026 నుండి,25.06.2026 గురువారం వరకు.ప్రభావిత ప్రాంతాలు:4 నియోజకవర్గాలు, 3 యు ఎల్ బి పినపాక, అశ్వరావుపేట, ఇల్లందు, కొత్తగూడెం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలు పనులు పూర్తయిన వెంటనే గురువారం, 25.06.2026 నాటికి నీటి సరఫరా పునరుద్ధరించబడుతుంది.క్షేత్రస్థాయి అధికారులకు సూచన:నీటి సరఫరా నిలిపివేత సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత గ్రామ పంచాయతీలు మరియు స్థానిక అధికారులు స్థానిక వనరుల ద్వారా నీటిని సరఫరా చేయుటకు (బోర్లు, చేతిపంపులు, ట్యాంకర్లు మొదలగునవి) తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాము. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంబి (గ్రిడ్) డివిజన్, కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అధికారులు తెలి పారు.

## సింగరేణి పరిరక్షణ సదస్సుకు తరలిరండి



**ఇల్లందు, జూన్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో జూన్ 23 మంగళవారం సాయంత్రం 4, గంటలకు కొత్తగూడెం క్లబ్ లో సింగరేణి పరిరక్షణ సదస్సు జరుగుతున్న సందర్భంగా బిఆర్ఎస్, శాసన సభ పక్ష ఉపనేత .తన్నీరు హరీష్ రావు, పాల్గొంటున్న ఈ సదస్సులో. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు టీబీజీకేఎస్, రాష్ట్ర నాయకులు 11 ఏరియాలో నీ యూనియన్ నాయకులు, బి ఆర్ యస్, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, సింగరేణి కార్యకర్తలు, ఉద్యోగులు, హాజరై ఈ సదస్సుకు జయప్రదం చేయాలని ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, తెలిపారు, సోమవారం మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ ఉద్యమ నాయకులు దిండిగల రాజేందర్, తో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఇందులో డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ రంగనాథ్, మాజీఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఉపేందర్ రావ్, రామ్ లాల్ శివ ,ఇమ్రాన్ ,కిషన్ పాల్గొన్నారు.

## విత్తనమేళా కార్యక్రమం జయప్రదం చేయండి.

### ఇల్లందు డివిజన్ రైతులకు శుభవార్త

### రైతు వేదికలలో విత్తనమేళ కార్యక్రమం

**టేకులపల్లి జూన్ 22( మనం న్యూస్ ) :** ఇల్లందు డివిజన్లోని సమస్త రైతులకు తెలియజేయునది ఏమనగా, డివిజన్లోని అన్ని రైతువేదికలోతేదీ 23-6- 2026 నుండి విత్తనమేళ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ, సహకార సంఘాల వారు, స్థానికంగా ఉండే విత్తన డీలర్లు ,విత్తన కంపెనీ వాళ్ళు , స్టాళ్లు ఏర్పాటు చేసి వ్యవసాయ అధికారుల సమక్షంలో వివిధ రకాల విత్తనాలు అమ్మబడును వారి వద్ద వరి సన్న రకాలు బిపిటి 5204 ఆర్ . ఎన్.ఆర్ 15048 హెచ్ఎంటి సోనా , జైశ్రీరామ్ , కే.ఎన్.ఏమ్ 77 15, డబ్ల్యూ. జీ . ఎల్ 44, కంది, పెసర, మినుములు ,నువ్వులు, కూరగాయలు, విత్తనాలతో పాటు ఎరువులు నానో యూ రియా, నానో డిఏపి అందుబాటులో ఉంచనున్నారు కావున రైతు సోదరులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ సమీపాన ఉన్నటువంటి రైతు వేదికకు సందర్శించి మీకు కావలసిన విత్తనాలు తీసుకోవచ్చని తెలియజేయడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు టేకులపల్లి మండలం వ్యవసాయ అధికారి ఏవో.అన్నపూర్ణ. తెలియజేశారు.

### - భారీ స్థాయిలో బొగ్గు చోరీ జరిగిందని

## సింగరేణి యాజమాన్యాన్ని అభాసు పాలు చేస్తున్నారు

### - సింగరేణి 11 డివిజన్లో బొగ్గు మాయమవడం అనే ఆరోపణలు అవాస్తవం

### - డైరెక్టర్ యం.తిరుమలరావు



**ఇల్లందు, జూన్ 22 (మనం న్యూస్) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) డైరెక్టర్ యం.తిరుమల రావు, సోమవారంఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏరియాకు చెందిన వివిధ శాఖల అధికారులు మీడియా ప్రతినిధులుహాజరయ్యారు. సమావేశంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన డైరెక్టర్ యం. తిరుమల రావు, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుండి వినియోగదారులకు సరఫరా చేసే వరకు అమలులో ఉన్న భద్రతా, పర్యవేక్షణ డిజిటల్ నియంత్రణ వ్యవస్థల గురించి వివరించారు. ఇటీవల బొగ్గు మాయం, బొగ్గు చోరీలకు సంబంధించిన ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో సింగరేణిలో అమలులో ఉన్న బహుళస్థాయి పర్యవేక్షణ వ్యవస్థను మీడియాకు వివరించారు.సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా వినియోగదారులకు చేరుతుందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుండి వినియోగదారుని వద్దకు చేరే వరకు ప్రతి దశ డిజిటల్ పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు.రోడ్డు మార్గంలో రవాణా అయ్యే ప్రతి వాహనం ఎస్ ఏ పి, జిపిఎస్, ఆర్ ఎఫ్ ఐ డి, జియోఫెన్సింగ్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిలు, బూమ్ బ్యారియర్లు మరియు సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలోనే ప్రయాణిస్తుందని తెలిపారు. వాహనం నిర్దేశిత మార్గం నుండి మళ్లినా లేదా అనుమానాస్పదంగా నిలిచినా వెంటనే సంబంధిత అధికారులకు హెచ్చరికలు అందుతాయని వివరించారు. అదేవిధంగా సింగరేణిలోని అన్ని వెయిబ్రిడ్జిలు కాల్ నెట్ డిజిటల్ వ్యవస్థకు అనుసంధానమై ఉండటంతో ప్రతి లారీ, ప్రతి రైల్వే వ్యాగన్ బరువు ఆన్లైన్లో నమోదుఅవుతుందని పేర్కొన్నారు .లోడింగ్,సమయంలో నమోదైన బరువు, అన్లోడింగ్ సమయంలో నమోదైన బరువుతో సరిపోల్చి ఏవైనా వ్యత్యాసాలు ఉంటే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని వివరించారు.రైల్వే మార్గం ద్వారా జరిగే బొగ్గు రవాణా కూడా పూర్తిగా డిజిటల్ విధానంలోనిర్వహించబడుతుందని, ప్రతి రేకు లోడింగ్ వివరాలు సంబంధిత వినియోగదారులకు వెంటనే చేరుతాయని చెప్పారు. అదనంగా చెక్పోస్టులు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఆకస్మిక తనిఖీలు, హోలో గ్రామ్ చలానాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని వివరించారు. "సింగరేణిలో ప్రతి టన్ను బొగ్గు బహుళస్థాయి సాంకే తిక భద్రతా వ్యవస్థలపర్యవేక్షణల ోనేనిర్వహించబ డుతోంది. బొగ్గుమాయమవడం లేదా భారీ స్థాయిలో చోరీలు జరగడం వంటి ఆరోపణలు వాస్తవాలకు దూరమైనవి. పారదర్శకత, బాధ్యత, సాంకేతికత ఆధారంగానే సింగరేణిబ ొగ్గునిర్వహణవ్య వస్థకొనసాగుతోంది"అ నిపేర్కొన్నార ు.ఈకార్యక్రమంలో ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య, జెకె ఓ సి పి ఓ జాకీర్ హుస్సేన్, డిజే మై డి ప్రభాకర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి సుధాకర్, అధికారులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన...

## -గురుకుల విద్యాలయం, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్



**బూర్గంపహాడ్, జూన్ 22(మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా పర్యటించారు. తొలుత బూర్గంపహాడ్ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి కిచెన్షెడ్, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతిగృహాలను తనిఖీ చేశారు. కిచెన్ షెడ్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యత, వంట తయారీ విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంటశాల, భోజనశాల పరిసరాల్లో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచిస్తూ అక్కడ ప్రదర్శించిన భోజన మెనూ చార్టును పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలన్నారు. అనంతరం తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా... లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మెనూ అమలులో లోపాలు లేకుండా చూడాలన్నారు. అనంతరం స్టోర్ రూమ్లో నిల్వచేసిన బియ్యం, పప్పుధాన్యాలు నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్యత పరిశీలించి తాజా కూరగాయలనే వాడాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీపడవద్దని సూచించారు. విద్య, వసతి, భోజనం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకుని నూతన విద్యాసంవత్సరంలో విద్యార్థుల చేరికలు, హాజరు శాతం, బోధన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులను అడిగి తెలుసుకుని విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు.

**ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**
మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామంలో శ్రీలక్ష్మి గణపతి ఫెర్టిలైజర్ (ఎరువుల దుకాణం)ను కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో పత్తి విత్తనాల ప్యాకెట్లు, వివిధ రకాల ఎరువులు, పురుగుమందుల నిల్వలను పరిశీలించి స్టాక్ రిజిస్టర్ను తెప్పించి చూశారు. గోదాములో నిల్వ ఉంచిన యూరియా బస్తాలను పరిశీలించి నిల్వల పరిస్థితిని సమీక్షించారు. రైతులకు తగినంత నిల్వలు ఉన్నాయా లేదా అని వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిల్వలు, విక్రయాల వివరాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ సీజన్ నేపథ్యంలో రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండావ్యవసాయ అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని, అధిక ధరలకు విక్రయాలు, అక్రమ నిల్వలు ఉన్నట్లు తేలితే సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, మండల వ్యవసాయాధికారి శంకర్, డీటీ సమ్మయ్య, ఎంపీవో రామకృష్ణ, గురుకులం ప్రిన్సిపాల్ నాగజ్యోతి, హౌసింగ్ ఏడీ, జీపీవోలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు జీవో6ప్రకారము 14 నుంచి 18 వేల రూపాయలు ఇవ్వాలి

**- కార్మికుల సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు**
**- టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి షేక్ యాకూబ్ షావలీ**
**- తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు లు డిమాండ్**



**గుండాల,జూన్22(మనం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాల జీవో 6 ప్రకారము,14 నుంచి 18 వేల వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని లేదా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి యాకూబ్ షావలీ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు లు డిమాండ్ చేసారు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12732గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 54,200 ఆన్లైన్లో నమోదైన వారితో పాటు మారో 6000 మంది నమోదు కాని వర్కర్స్ గ్రామ పంచాయతీలోపనిచేస్తున్నారని గ్రామపంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా ప్రతి నెల ఒకటవ తేదీ నాడు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు ఇవ్వాలని కోరారు రాష్ట్రంలో ఉన్న 73 షెడ్యూల్ జీవోలను రద్దు చేస్తూ, మూడు జోన్లుగా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త వేతనాలను పెంపుదల ప్రకటించారని ఈ వేతనాల పెంపుదల జీవో 6ను విడుదల చేస్తూ గెజిట్ ముద్రించారని, గ్రామపంచాయతీ వర్కర్లను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించి, పెంచిన జీతాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు అతి తక్కువ వేతనాలతో కడు దుర్భరమైన జీవితాలు గడుపుతూ కష్ట పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు కొత్త జీవోలు అమలు కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాల జీవో 6 ప్రకారము 14 నుంచి 18 వేల వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని లేదా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు అనేక సంవత్సరాల నుండి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా ఇన్సూరెన్స్ లేకుండా అభద్రత భావంతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ అమలు చేయాలని, కార్మికులకు నెలకు 9500 రూలు మాత్రమే జీతాలు లభిస్తున్నాయని, కార్మికులు కట్టాల్సిన ప్రావిడెంట్ ఫండ్ వాటాను కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు గ్రామపంచాయతీ కార్మికుల మెడకు ఉరితాడుగా ఉన్న జీవో నెంబర్ 51ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు
గ్రామపంచాయతీలలో క్యాటగిరీ వారీగా పని విభజన చేయాలని కారోబార్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని కోరారు.గ్రామపంచాయతీ కార్మికులకు పదవీ విరమణ సందర్భంగా ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని,చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఉద్యోగము 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి,పని భారం తగ్గించాలని కోరారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి యాకూబ్ షావలీ టి యు సి ఐ అనుబంధ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి ఎదులాపురం గోపాలరావు,టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి సతీష్,యనగంటిరమేష్, యూనియన్ జిల్లా కోశాదికారి దనవంతరావు,జిల్లా నాయకులు నాగు, గోపి, వినోద్,విజయ,శ్రీను,రాదా క్రిష్ణ,హరి సింగ్,సుజాత, నవీన్, రాంబాబు, మురళి, శివ,నరసింహారావు, ఎల్లయ్య, నాగేష్, వెంకటేష్, కృష్ణయ్య, నాగమ్మ పాల్గొన్నారు.

# వరి విత్తనాలు చల్లేక్రమంలో గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

## -శంకర్ మృతితో అంజనాపురంలో అలుముకున్న విషాదం





**బూర్గంపహాడ్, జూన్ 22(మనం న్యూస్):** తన వ్యవసాయ పొలంలో వరి విత్తనాలు చల్లేందుకు వెళ్లి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని అంజనాపురంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... అంజనాపురం గ్రామానికి చెందిన సపావట్ శంకర్ (47) అదే గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. కొంతకాలం వరకు మోరంపల్లిబంజర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవల జరిగిన బదిలీల్లో స్వగ్రామంలోని ఎంపీపీఎస్కు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మోరంపల్లిబంజర్లోని ఓ హోటల్లో అల్పాహారం చేసిన శంకర్ పాఠశాల ప్రారంభ సమయానికి సమయం ఉండటంతో వరినారు చల్లేందుకు విత్తనాలు తీసుకుని తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అయితే పొలంలో విత్తనాలు చల్లే క్రమంలో ఒక్కసారిగా తీవ్రమైన ఛాతినొప్పి రావడంతో అక్కడే ఆయన కుప్పకూలిపోయారు. అయితే స్థానికులు శంకర్ను ప్రథమచికిత్స నిమిత్తం మోరంపల్లిబంజర్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి భద్రాచలం తరలించగా అప్పటికే గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఉదయం వరకు ఎంతో ఉత్సాహంగా ఉన్న శంకర్ ఇలా అర్ధాంతరంగా గుండెపోటుతో మృతిచెందడం పట్ల అంజనాపురంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య, పిల్లలు, బంధువులు మృతదేహం వద్ద విలపిస్తున్న తీరు పలువరిని కంటతడి పెట్టించింది. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శంకర్ పీఆర్టీయూ సంఘంలో మండల అధ్యక్షునిగా పనిచేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తనవంతు పాత్రపోషించారు. అంతేకాకుండా ఆపదలో ఎవరైనా ఉన్నారని తెలిస్తే తనవంతుగా ఆర్థికసాయం అందిస్తూ ఎందరికో అండగా నిలిచారు. శంకర్ మృతితో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తోటి ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భాంతి, సంతాపం వ్యక్తం చేశారు.

**శంకర్ భౌతికకాయానికి మాజీ జడ్పీటీసీ నివాళులు...**
ఉపాధ్యాయుడు శంకర్ గుండెపోటుతో మృతిచెందారన్న వార్త తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అంజనాపురంలోని తన నివాసానికి సోమవారం చేరుకున్నారు. శంకర్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో భూక్యా సీతారాములు, తేజావత్ శంకర్, రాము, వార్డుసభ్యులు బికారి, ముని తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయమాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**- మాట్లాడుతున్న సీఐ తిరుపతి, ఎస్సై శ్రావణ్ కుమార్**

**గుండాల,జూన్22(మనం న్యూస్):** అంతర్జాతీయమాదకద్రవ్యాల దుర్వినియోగ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నేను గుండాల సి.ఐ తిరుపతి గుండాల పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి గుండాలలోని తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాము ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బందికి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అలాగే డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దల పాత్ర గురించి వివరించాము అంతేకాకుండా,ఎండిపిఎస్ కేసులు ఇతర డ్రగ్స్ సంబంధిత నేరాలలో పడే శిక్షల గురించి కూడా పాల్గొన్న వారికి అవగాహన కల్పించాము ఈ కార్యక్రమంలో దాదాపు 120 మందివిద్యార్థులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల సి.ఐ తిరుపతి, గుండాల ఎం.పి.డి.ఓ బాలరాజు, గుండాల ఎం.పి.ఓ ఏపీ ఆర్ స్కూల్ సురేష్ కాలేజీ ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు




# ముఖ్యమంత్రి సభను విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.అనంతరం జగనాథపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. షభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్

### – చివరి తేదీ ఆగస్టు 7
### – ప్రిన్సిపల్, ప్రొఫెసర్ పోలారపు పద్మ




**పాల్వంచ, జూన్ 22(మనం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లెర్నింగ్ సెంటర్లో మూడు సంవత్సరాల బి.ఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ పోలారపు పద్మ, కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగులు, అనివార్య కారణాల వలన మధ్యలోనే చదువు మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఇంటర్మీడియట్ మరియు ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు, పాలిటెక్నిక్, ఐటిఐ రెండు సంవత్సరముల డిప్లమో పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు డిగ్రీ కోర్సులో ప్రవేశానికి అర్హులుగా పేర్కొన్నారు. ఫీజులను ఆన్లైన్ ద్వారా చెల్లించాలని సూచించారు. వివరాలకు సెల్ నెంబర్ 7382929727 ను సంప్రదించాలని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 7 గా తెలిపారు.

# రైతు సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం: ఏఐకేఎస్ హెచ్చరిక



**సుజాతనగర్, జూన్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు డిమాండ్ చేశారు. సోమవారం సుజాతనగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు రైతాంగ సమస్యలపై వినతి పత్రాన్ని సిపిఐ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియాను యాప్ ఆధారంగా కాకుండా ఎలాంటి షరతులు లేకుండా అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు, మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు వీర్ల మల్లేష్, సిపిఐ నాయకులు కుమారి కృష్ణ, గడ్డం రాజేందర్, గంగయ్య, కత్తి వెంకన్న, గోరింట్ల ధర్మ, హనుమంతు, హథిరాం తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే లక్ష్యం

### -- నూతన అధ్యక్షుడు నయీమ్‌కు డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న శుభాకాంక్షలు



**చుంచుపల్లి, జూన్ 22 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ మైనారిటీ విభాగానికి నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నయీమ్‌కు డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనారిటీ సోదరుల సంక్షేమం, అభివృద్ధి పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నయీమ్ యువతను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మైనారిటీల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని ఆమె తెలిపారు. అలాగే మైనారిటీ గురుకులాల ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్య, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇల్లందులో కొత్త గురుకుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు.పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ తోఫా కార్యక్రమం ద్వారా పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి రుణాల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీకి కుల, మత భేదాలు లేవని, అందరూ సమానమేనని పేర్కొన్న తోట దేవి ప్రసన్న, ఇల్లందు నియోజకవర్గ మైనారిటీల అభివృద్ధికి డీసీసీ అధ్యక్షురాలిగా తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన జిల్లా అధ్యక్షుడు నయీమ్ నాయకత్వంలో మైనారిటీ విభాగం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ మరోసారి అభినందనలు తెలిపారు.

# తక్షణమే రైతు భరోసా నిధులు జమ చేయాలి

- పోడు రైతులకు పెండింగ్ పట్టాలు ఇవ్వాలి
- అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి
- నకిలీ విత్తన దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఏఐకెఎస్ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్



**కొత్తగూడెం టౌన్ జూన్ 22 (మనం న్యూస్) :** ప్రస్తుత వానాకాలం సీజన్ ప్రారంభమైనందున అర్హులైన ప్రతి రైతు ఖాతాలో 'రైతు భరోసా' పెట్టుబడి సాయం నిధులను ఆలస్యం చేయకుండా తక్షణమే జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకెఎస్) జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి డిమాండ్ చేశారు. వివిధ రైతు సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, కొత్తగూడెం మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఏఐకెఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి, అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వేర్వేరుగా జరిగిన ధర్నా కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ.. జిల్లాలో సుదీర్ఘకాలంగా సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర పోడు రైతులకు పెండింగ్‌లో ఉన్న పట్టాలను తక్షణమే పంపిణీ చేయాలని, పట్టాలు పొందిన రైతులకు కొత్త పాస్ పుస్తకాలు జారీ చేసి రుణ అర్హత కల్పించాలన్నారు. ధరణి పోర్టల్‌లో నెలకొన్న సాంకేతిక లోపాల వల్ల వందలాది మంది రైతుల భూములు పార్ట్–బి లోనో, లేదా ఇతరుల పేర్ల మీదో తప్పుగా నమోదయ్యాయని, ఈ భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ప్రత్యేక చొరవతో, త్వరితగతిన పరిష్కరించి రైతులకు హక్కులు కల్పించాలని కోరారు. గతంలో ప్రకటించిన పంట రుణమాఫీ పథకం సాంకేతిక కారణాల వల్ల మండలంలో చాలా మంది రైతులకు వర్తించలేదని, అర్హత ఉండి ఉమ్మడి ఖాతాలు, రేషన్ కార్డ్ లింకేజ్ సమస్యల వల్ల ఆగిపోయిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. ప్రస్తుత సాగు సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, మార్కెట్లో నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను ముంచుతున్న దళారులు, ప్రైవేట్ వ్యాపారులపై వ్యవసాయ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, గెడ్డాడు నగేష్, నేరెళ్ల రమేష్, నాగయ్య, శాపావత్ రవి, రామారావు, ఎర్రబెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు ప్రమాద బీమా

### – సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సింగరేణి సంస్థ ఒప్పందం




**కొత్తగూడెం సింగరేణి, జూన్22(మనం న్యూస్):** సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇన్సూరెన్స్ పథకానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో సోమవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులకు కోటి నుండి కోటి యాబై లక్షల వరకు ప్రమాద బీమా సొమ్మును చెల్లించడం జరుగుతుంది. సింగరేణి యజమాన్యం ప్రత్యేక చొరవతో సహజ మరణానికి కూడా 10 లక్షల నుండి 20 లక్షల వరకు భీమా సదుపాయం కల్పించారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్ ఫైనాన్స్ గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో ఈ కొత్త ఒప్పందం జరిగింది. అంతేకాకుండా శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగులకు మరికొన్ని మంచి రాయితీలను ఈ ఒప్పందంలో పొందుపరిచారు. అనంతరం జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైద్రాబాద్ జోన్ డిప్యూటీ జోనల్ హెడ్ ఏ.వి.రమణ మూర్తి ఈ ఒప్పోంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ ఆర్‌సి ఏజేఎం మురళీధర్ రావు, జిఎం(ఎఫ్ అండ్ఏ) ఎన్.చక్రవర్తి, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, ముకుంద సత్యనారాయణ, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజియన్ హెడ్ ఐ.రాజ్ కుమార్, చీఫ్ మేనేజర్ లు అబ్దుల్ ఖాదర్ షేక్, బి.నరేందర్ రెడ్డి, కొత్తగూడెం బ్రాంచ్ హెడ్ జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం చూపొద్దు

- ఉద్యోగుల సిఎంపిఎఫ్ పెన్షన్ క్లెయిమ్స్ ను త్వరితగతిన సెటిల్మెంట్ చేయాలి
- సింగరేణి డైరక్టర్(పా అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు



**కొత్తగూడెం సింగరేణి, జూన్22(మనం న్యూస్):** కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని, సింగరేణి ఉద్యోగుల సిఎంపిఎఫ్ పెన్షన్ క్లెయిమ్స్ ను త్వరితగతిన సెటిల్మెంట్ చేయాలని సింగరేణి డైరక్టర్(పా అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు అన్నారు.సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం సింగరేణి ఉద్యోగుల పెన్షన్ క్లెయిమ్ ల సెటిల్మెంట్ల పై సింగరేణి సంస్థ సంబంధిత అధికారులతో సిఎంపిఎఫ్ రీజనల్ కమీషనర్లతో సింగరేణి సంస్థ డైరక్టర్(పా అండ్ ఫైనాన్స్)గౌతమ్ పోట్రు సింగరేణి భవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్ పెన్షన్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా సింగరేణి అధికారులు సిఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన సెటిల్మెంట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని చెప్పారు. ఈ సమావేశంలో సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(ఎఫ్ అండ్ఏ) ఎన్.చక్రవర్తి, హెచ్ఓడి(ఐటి) ప్రాజెక్ట్ మేనేజర్ బి.హర ప్రసాద్, డిజిఎం(పర్సనల్)ముకుంద సత్యనారాయణ, కొత్తగూడెం గోదావరిఖని సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్లు, అధికారులు సింగరేణి అధికారులు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.